



www.aksharamtelugudaily.com

సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 12 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 106 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి


- 42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజిక న్యాయం
- దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది
- రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు

ఖమ్మం,జులై 11(బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచాడని రాజ్యసభ

మిగతా 2వ పేజిలో..

## ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

- భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా
- లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ
- ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్



చెన్నై,జులై 11 ((అక్షరం న్యూస్)
ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ

మిగతా 2వ పేజిలో..

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



న్యూఢిల్లీ,జూలై11(అక్షరం న్యూస్)
హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు ఢిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై

మిగతా 2వ పేజిలో..

## పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం..

- 2024-25లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం
- కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం
- యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్, జూలై 11((అక్షరం న్యూస్)
ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారా ల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'నెక్స్-జెన్ హైరైస్ బిల్డింగ్స్(అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్)' అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం

మిగతా 2వ పేజిలో..



## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్

హైదరాబాద్, జులై 11 : (అక్షరం న్యూస్)
విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ

మిగతా 2వ పేజిలో..

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



తిరుమల, జూలై11 (అక్షరం న్యూస్)
టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం

మిగతా 2వ పేజిలో..

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



హైదరాబాద్, జూలై11 : :(అక్షరం న్యూస్)
కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్ల పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని

మిగతా 2వ పేజిలో..

## సోషల్ మీడియా పోస్టులపై కన్ను

- తప్పడు పోస్టులకు శిక్షలు తప్పవు
- గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు
- హోంమంత్రి అనిత హెచ్చరిక



అనకాపల్లి, జులై 11 :(అక్షరం న్యూస్)
సోషల్ మీడియాలో అభ్యం తరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుం టున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి

మిగతా 2వ పేజిలో..

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

**మొదటిపేజీ తరువాయి..** కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## సోషల్ మీడియా పోస్టులపై కన్ను

**మొదటిపేజీ తరువాయి..** కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు-బడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

**మొదటిపేజీ తరువాయి..** విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు.

## 13న మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి..

**గొల్లమందల ముత్తారావు**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /తల్లాడ (అక్షరంన్యూస్ )

ఈ నెల 13న ఖమ్మంలో జరిగే భారీ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఆ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తల్లాడ పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తల్లాడ ఏక్కిరాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పిఏ,విహెచ్ఎస్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొల్లమందల ముత్తారావు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఈ నెల 13వ తారీఖున మందకృష్ణ మాదిగ హాజరయ్యే ఖమ్మం సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ తల్లాడ మండల ఇంచార్జ్ కోట బలరాం మాదిగ, ఎమ్మార్పీఎస్ కల్లూరు మండలం ఇంచార్జ్ దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, విహెచ్ ఎస్ తల్లాడ మండల ఇంచార్జ్ యన్నం సీతమ్మ, కో ఇంచార్జ్ మోదుగు కృష్ణ,ఎమ్మార్పీఎస్ తల్లాడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగరాజు మాదిగ, పూర్ణకంటి వెంకటేశ్వర్లు మాదిగ,రమేష్ మాదిగ పాల్గొన్నారు.

## రామగుండము మండల కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి లో గత రెండు రోజులుగా ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల కు కాంప్లెక్స్ సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశానికిపెద్దపల్లి జిల్లా ఏ ఎం ఓ డాక్టర్ షేక్ శుక్రవారం సందర్శించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మోడల్ రీడింగ్, యఫ్ ఎల్ ఎన్ స్టాటజిస్ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. రఘుబాబు, శ్రీనివాస్, రాజేష్, రాజిరెడ్డి లు సమావేశానికి అర్ పి లుగా వ్యవహారిస్తున్నారు, ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి గడ్డం చంద్రయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజు, శారదా, బుమయ్య, సి అర్ పి రామ్ కుమార్,గౌస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- ఆయన వ్యాఖ్యానించారు.

## ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

**మొదటిపేజీ తరువాయి..** ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

➢ **మొదటి పేజి తరువాయి**

సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభివర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రజలందరికీ గర్వపడే రోజులు ఇవని రేణుక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతోందని తెలిపారు. ఎవరెవరో మాటలు చెప్పారు కానీ.. చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆమె స్పష్టం చేశారు. గురువారం జరిగిన కేబినెట్ తీసుకున్న 42శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయం వల్ల వారికి రాజకీయాల్లోనే కాదు.. ఉద్యోగాల్లోనూ మెరుగైన అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో భర్తలు కూడా గౌరవం చూపించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయంలో బీసీలకు చరిత్ర సృష్టించే నిర్ణయం తీసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. నాకు దేశవ్యాప్తంగా మెసేజ్‌లు వస్తున్నాయి. ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రేణుకా చౌదరి అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీపై ఆమె విమర్శలు గుప్పించారు. వాళ్లు పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి.. ఎందుకంటే వాళ్లు అలాగే ఉన్నప్పుడు మేము అధికారంలో ఉంటాం. బీఆర్ఎస్‌లో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని వ్యాఖ్యానించారు. ఇన్ని సంవత్సరాలు నాయకులు చెప్పినవి సొల్లు కబుర్లే.. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన సీఎం లభించడమే గొప్ప విషయం. రేవంత్ రెడ్డి చేసిన నిర్ణయం దేశానికి మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నం అని అన్నారు.

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

**మొదటిపేజీ తరువాయి..**

భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం..

➢ **మొదటి పేజి తరువాయి**

లాంఛనంగా ప్రారంభించారు. "2024-25ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చిందన్నారు. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం' అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్ లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్ ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీట్(ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది' అని అభిప్రాయపడ్డారు. 'కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవన్నారు.

## నగరం పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

- **జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష**
- **ప్రతి డివిజన్ లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలి**
- **రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్షలి అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిరామగుండం నగరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.

నగర కార్పొరేషన్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూళ్ల పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. అనంతరం శివాజీ నగర్ మార్కెట్ ఏరియా, కళ్యాణ్ నగర్ విద్యుత్ లైన్ పనులు, ఊర్వసి టాకీస్, సిరి ఫంక్షన్ హాల్ సమీపంలోని అడ్డగుంటపల్లి లో నిర్మాణం అవుతున్న డ్రైయిన్ డి సిల్టింగ్, మార్కండేయ కాలనీ, శాలపల్లి రోడ్డు ప్రాంతాలలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ , రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. మురుగు కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్ గా చేయాలని అన్నారు .

శివాజీ నగర్ మార్కెట్ ఏరియా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని, బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్ లో మాత్రమే అమ్మేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఊర్వసి టాకీస్ సమీపంలోని డ్రైయిన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

అడ్డగుంట పల్లి సిరి ఫంక్షన్ హాల్ వద్ద డ్రైయిన్ డి సిల్టింగ్ పనులు పరిశీలించి వాన కాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ్ నగర్ లో విద్యుత్ పనుల తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

మార్కండేయ కాలనీ రోడ్డు వద్ద ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని అన్నారు. శాలపల్లి రోడ్డు వద్ద 2 కోట్లతో నిర్మాణం అవుతున్న సిసి రోడ్లు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహం లో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన మరియు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, ఈ. ఈ. రామన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 11/(అక్షరం న్యూస్ ):- బెరువాడకు చెందిన గుండా ఆనంద్ ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అతనితో ఎస్ఎస్సి 97-98 బ్యాచ్ కేసముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకున్న మిత్రులు వారి కుటుంబ సభ్యులు అయిన భార్య నర్మద పేరు మీద 70 వేల రూపాయలు 10 సంవత్సరములు వరకు పిక్స్ డిపాజిట్ బాండు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చాగంటి రాములు, కార్యదర్శి గడిపల్లి వెంకన్న, కోశాధికారి గొట్టం లక్ష్మణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, గొట్టం సుభాష్, భానోత్ బాలాజీ,అల్లి అశోక్,ముదిగిరి సూరయ్య, కొండబోయిన అశోక్,ఎండి అమీర్,పబ్బతి సారంగం, బండారు వీరబ్రహ్మం,కవిత, సునీత,రమాదేవి,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుండి 31వ తేదీ వరకు దరఖాస్తులను దరఖాస్తు చేసుకోవాలి...

- కె. రామ్ గోపాల్ రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11( అక్షరంన్యూస్)

దివ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను రుణాలు మంజూరి కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 50వేల యూనిట్లు (25), ఒక లక్ష యూనిట్ (1), రెండు లక్షల యూనిట్ (1), మూడు లక్షల యూనిట్ (1) మొత్తం 28 యూనిట్లు జిల్లాకు మంజూరైనట్లు తెలిపారు. ఈనెల 14 నుండి 31వ తేదీ వరకు దరఖాస్తులను %ట్ట్రజూ7/ృశీఎఎం.ఎన్ట్రన్త.ృశీజ.ఱఅ% నందు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## ఎం సిపిఐ (యూ)పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 11/(అక్షరం న్యూస్ )పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే విషయంపై శుక్రవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో ఎం సిపిఐ (యూ) పార్టీ మహబూబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్ 14 నుండి 20 వరకు పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం ఆదివాసులను మావోయిస్టులను ఎన్ కౌంటర్ల పేరుతో చంపేసి పౌర హక్కుల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు.అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ పౌర హక్కుల పరిరక్షణపై అసెంబ్లీలో సుమారు రెండు గంటల పాటు మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చే విధంగా మాట్లాడి ఎన్ కౌంటర్లు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి పౌర హక్కుల రక్షణ కోసం సాక్షాలు ప్రవేశపెట్టి అప్పటి పాలకవర్గాల గుట్టురట్టు చేయడం జరిగిందని నేటి తరానికి ఆదర్శంగా ఓంకార్ ఉంటారు.ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.ఎం సిపిఐ(యు )జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నూకల ఉపేందర్ ఎం సిపిఐ (యూ) జిల్లా సహాయ కార్యదర్శి, చొప్పరి శేఖర్ సిపిఐ మండల కార్యదర్శి,ఆవులకట్టయ్య సిపిఎంఎల్ మాస్ లైన్, మందుల కృష్ణమూర్తి అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు,కంటిపూడి అరుణ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,బిర్రు యుగేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు,శ్యామల నర్సయ్య పద్మశాలి సంఘం, నాయకులు కొలిపాక వెంకన్న, బీసీ జాక్ మండల చైర్మన్ కటకం బుచ్చిరామయ్య, ఎంసీపీఐయు జిల్లా నాయకులు, సిపిఐ నాయకులు ఎండి ఇమామ్, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కులాల, మతాల వారీగా ఉన్న గురుకుల వ్యవస్థను రద్దుచేసి గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేయాలి

- టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్,ప్రధాన కార్యదర్శి నరసింహరాజు ల నేతృత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం
- గురుకుల వ్యవస్థతో పిల్లలు - తల్లిదండ్రుల మధ్య కనుమరుగవుతున్న ఆప్యాయత,అనురాగాలు
- ఇది కుటుంబ వ్యవస్థకే పెను ప్రమాదమని హెచ్చరిక
- ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు పిల్లలను యాంత్రికలు గా మార్చే కర్మాగారాలు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత, అనుభవం కలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారు
- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పులి చింత విష్ణువర్ధన్ రెడ్డి ఉద్ఘాటన



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 11/(అక్షరం న్యూస్) గ్రామ గ్రామాన ఉండే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా, వచ్చిన ప్రతీ ప్రభుత్వం గురుకుల పాఠశాలల పై మోజు చూపించడం తగదని వీటిని రద్దు చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజుల నేతృత్వంలో మూడవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పులి చింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కులాల వారీగా మతాల వారీగా గురుకులాలను తీసుకొచ్చి కుటుంబాల నుంచి పిల్లల్ని దూరం చేయడం తగదని వెంటనే వాటిని రద్దు చేయాలని,గ్రామ గ్రామాన అర్హత,అనుభవం కలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి తల్లి తండ్రి వాళ్ళ గ్రామంలో ఉండే ప్రభుత్వ పాఠశాలకే తమ పిల్లల్ని పంపాలని అప్పుడు మాత్రమే పిల్లలు తమ కళ్ళ ముందు పెరుగుతారని వారి ఆరోగ్యాన్ని, ప్రవర్తనను చక్కదిద్దే అవకాశం కూడా వీరికి దొరుకుతుందని ఆ క్రమంలోనే పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య ప్రేమ, అనురాగాలు,ఆప్యాయతలు ఏర్పడతాయని బాధ్యతలు తెలుస్తాయని హితవు పలికారు.అప్పుడు మాత్రమే ఆ బంధాలు నిలబడతాయని, అందరూ కుటుంబ సామాజిక విలువలు తెలుసుకొని బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని తద్వారా అభిలషీనీయమైన సమాజ నిర్మాణం జరుగుతుందని సూచించారు.బట్టి చదువులను ప్రోత్సహించే, అవగాహనను విస్మరించే ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి డబ్బులను,వారి అందమైన జీవితాన్ని వృధా చేయరాదని అన్నారు. అనంతరం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ మూడో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు పెనుగొండ ఉన్నత మరియు ప్రాథమికపాఠశాలల తో పాటు, యుపిఎస్ బేరువాడ, యుపిఎస్ అన్నారం,మర్రితాండ,చెరువు ముందు తండా,వాచ్య తండా, గొప్య తండా,చెరువు ముందు తండా,నరసింహుల గూడెం, బోడ మంచ్యా తండా, గుడితండా,రేకుల తండా, రాజీవ్ నగర్ కాలనీ, సర్వాపురం,రంగాపురం,ధన్నసరి,అమీనాపురం,మాతృతండా,గాంధీనగర్,తాళ్లపూసపల్లి, ధర్మారం తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు,ఉపాధ్యక్షులు, పూర్వ బాధ్యులు అంజన్న, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 11/(అక్షరం న్యూస్ ):- మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తో కలిసి పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్,గోదాం బ్యాలన్స్ ను తనిఖీ చేయడం జరిగింది. మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి డీలరు విధిగా రైతులకు, బిల్లులు ఇవ్వాలని స్టాక్ బోర్డు మీద ప్రతిరోజు ఎరువులకు సంబంధించినటువంటి నిలువలను అప్డేట్ చేయాలని కంపెనీకి సంబంధించిన ఓ ఫార్మ్స్ ఎరువుల లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని వారు సూచించారు. కేసముద్రం మండలంలో ప్రైవేట్ ఎరువుల దుకాణాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో ఈరోజు వరకు, 510 మెట్రిక్ టన్నుల యూరియా,100 మెట్రిక్ టన్నుల డిఏపి,43 మెట్రిక్ టన్నుల ఎం ఓ పి,113 మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ పాస్వర్డ్,612 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఎరువుల దుకాణాల్లో ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని వారు సూచించారు. రైతులను దూషించి వారు మాట్లాడుతూ రైతులు యూరియా కు బదులుగా నానో యూరియాను వినియోగించాలని అది కూడా యూరియా లాగా మాత్రమే పనిచేస్తుందని వారు సూచించారు.మండలంలో సరిపడ యూరియా మరియు ఇతర ఎరువులు ఉన్నాయని రైతు లెవరు ఆందోళన చెందువద్దని వారు కోరారు. ఎవరైనా డీలరు యూరియాను బ్లాక్ మార్కెటింగ్ తరలించిన కృత్రిమ కొరత సృష్టించిన ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు విక్రయించిన అటువంటి ఎరువుల యాజమాన్యులపై 6ఏ కేసు తోపాటు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారము శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాధికారి బి వెంకన్న పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు......

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కంప్యూటర్ ర్యాండమైజేషన్ విధానం ద్వారా
- 67 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు..
- చిరకాల కోరిక తీరినందున ఆనందం
- వ్యక్తం చేసిన లబ్ధిదారులు..
- యాతాలకుంట, రేజర్ల, పినపాకలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 11( అక్షరంన్యూస్)

పారదర్శకంగా లబ్దిదారులకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం యాతాలకుంట, రేజర్ల, పినపాక లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మంత్రి ఆదేశాల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అలాట్ మెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని అన్నారు. పైరవీలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరిగిందని అన్నారు.67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పట్టాలను త్వరలో సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో, మంత్రి చేతుల మీదుగా అందిస్తామని అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలోని యాతాలకుంటలో 40, రేజర్లలో 20, పినపాకలో 7 మొత్తం 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇండ్లను కేటాయించామని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ జాబితా గ్రామంలో ప్రదర్శిస్తామని, జిల్లా వెబ్ సైట్ లో కూడా పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా లియాతలకుంట లబ్ధిదారులు మాట్లాడుతూలి ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న సొంత ఇంటిని జిల్లా కలెక్టర్ వచ్చిన నెల రోజులలోనే సాకారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, మూడు గ్రామాల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి టి,టిడిపి మండల కమిటీ ఎన్నిక



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూలై 11: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడిపి మండల కమిటీ అధ్యకుడిగా బొక్క రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కొంగరి నర్సింగ రావు, ఉపాద్యకులుగా నకీర్త సత్తయ్య. బుస్సారి తానాజీ, కేతావత్ ఈర్యనాయక్, ప్రచార కార్యదర్శిగా మరాటి వీరస్వామి, కోశాధికారిగా రామగుండం దశరద, కార్యవర్గ సభ్యులుగా సుమన్, మల్లయ్య, ఉమ్మగోని శ్రీహరి, వెంకటస్వామి, యాదగిరి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎడ్ల మల్లేశం. జహంగీర్, చాతర్ల రవి. తూడి యాదగిరి. అడూరి శ్రీనివాస్, గండికోట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురం గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన..వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతీ రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం బాణాపురం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ..రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు అనుసంధానించబడిన మొబైల్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ తో దేశంలోని ప్రతీ పౌరుని కి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్ ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు.భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కావున పొలం ఉన్న ప్రతి రైతు కూడా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాణాపురం రైతులు యాంద్రాతి వెంకటేశ్వర్లు, గోపయ్య, రమణ,నరేష్ ,ప్రసాద్, బాబురావు, ధర్మయ్య తదితర రైతులందరూ పాల్గొన్నారు

# మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య ...మాజీ ఎంపీ నామ అభినందనలు

- గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి ..
- మాజీ ఎంపీ నామ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు. సూర్య విద్యార్హతలు విద్యార్థులకు



స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. తన లాగే ఓ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన సూర్య చిన్న వయసులోనే గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి, ఉప సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించటం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని, గతంలో పదిహేడవ లోక్ సభ లో ఎంపీ గా ఉన్నప్పుడు సూర్య దిశా కమిటీ సభ్యునిగా మందలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. గారపాటి సూర్య విద్యపై ఉన్న శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే ఈ స్థాయికి ఎదగగలిగారని నామ అన్నారు. తన విద్యను సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతున్న సూర్య ఇప్పటికే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కంప్యూటర్స్ లో రెండు, ఎలక్ట్రానిక్స్, న్యాయశాస్త్రం లో ఒక్కోటి చొప్పున నాలుగు డిగ్రీలు పూర్తిచేసి ప్రస్తుతం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నానని నామకు తెలిపారు. నామ మాట్లాడుతూ...ఈవిధంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన యువత విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఈస్థాయికి ఎదగడం అందరికి ప్రేరణనిచ్చే విషయం అని నామ అన్నారు. ఉమ్మడి జిల్లాలో యువతకు సూర్య ఒక మార్గదర్శకంగా నిలవాలన్నారు. సూర్య మాట్లాడుతూ... తనకి ఈ గుర్తింపు కేవలం తన వ్యక్తిగత శ్రమ వల్ల మాత్రమే కాదు, తన కుటుంబం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల మద్దతుతో సాధ్యమైందన్నారు. తనకి మార్గదర్శకుడిగా ఉన్న నామ తో భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పారు. గారపాటి సూర్య ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యతో పాటు తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన చదువు ద్వారా సుదూర గమ్యాలను చేరగలమన్న సందేశాన్ని సూర్య విజయగాథ అందిస్తున్నది, నామ ఆశీస్సులతో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## ఏజెన్సీ లో అడవి దొంగలు

- చేస్తున్నది వారేనా..?
- ఒకేచోట అధికంగా డంపు చేసిన టేకు కలప
- అధికారుల చేతివాటం ఉందనే అనుమానం...!
- పర్యవేక్షణ అవసరం కానీ ఇక్కడ కరువు



మహబూబాబాద్ జిల్లా గంగారం జూలై 11(అక్షరం న్యూస్) గంగారం మండలం లోనిమహబూబాబాద్ జిల్లా: గంగారం మండలంలో రామారంలో యథేచ్ఛగా కలప, టేకు అక్రమ తరలింపు జరుగుతున్న కూడా అటవీ అధికారులు ఇప్పటివరకు మండలంలో తనిఖీలు చేసి టేకు కలపని పట్టుకున్న దాఖలాలు అయితే లేవు. తనిఖీలు చేపట్టకపోవడం పై అటవీ అధికారులపై అనుమానాలు మండలంలో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. అక్రమ కలప తరలింపుల విషయం అటవీ అధికారులు లంచాలు తీసుకుని వీరి కనుసన్నల్లోనే అక్రమ తరలింపు జరుగుతుందనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. అటవీశాఖ అధికారులు మామూళ్లు వసూలు చేస్తు కలపను అక్రమంగా తరలించడంలో పాత్ర వహిస్తున్నారని వ్యాపారులే బహిరంగంగా చెబుతున్నారు. చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేనిపక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని అంటున్నారని వారు వాపోయారు. అటవీ అధికారులు నిర్లక్ష్యం వీడి మండలం లో నిల్వలు ఉన్న కలప డంప్ లపై తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే మండలం లో ఉన్న కట్టె కోత సామిల్ లలో కూడా భారీగా కలప నిల్వ ఉన్నట్లు వినికిడి. వీటిపై కూడా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది.

### పర్యవేక్షణ అవసరం కానీ ఇక్కడ కరువు

అక్రమ నిల్వలపై అటవీ శాఖ అధికారులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నిత్యం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. గంగారం ఫారెస్ట్ రేంజ్ కొత్తగా ఏర్పడిన తర్వాత నాటి నుంచి ఈ విభాగం ఉనికి జిల్లాలో తగ్గినట్లుగా కనిపిస్తోంది. గతంలో మిల్లులు, టింబర్ డిపోలు, అక్రమంగా నిల్వ చేసిన కలప స్థావరాలపై క్రమం తప్పకుండా దాడులు జరిగేవి. ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

## రైతు సంఘం ఆధ్వర్యంలోవైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహదుర్ జయంతి ..

- ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి ..
- వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి నాట్లు కు సాగు నీరు విడుదల చేయాలి..
- బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి
- ఇరిగేషన్ అధికారులకు వినతి ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /వైరా (అక్షరంన్యూస్)

వైరా:- ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహదుర్ 148 జయంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతులు మీర్ అలీ నవాజ్ జంగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి నాట్లుకు అవసరమైన సాగు నీరు విడుదల చేయాలి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఏడు లక్షల ఎకరాల సాగునీటి అవకాశం ఉన్న సీతారాం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు 100 సంవత్సరాల నాడే రైతులు అవసరాలు నిమిత్తం త్రాగునీటి అవసరాల నిమిత్తం మీరాలి నవాజ్జన్ హైదరాబాద్ సంస్థానంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ కాటన్ గా పేరుగాంచారని అన్నారు సీతారామ వైరా రిజర్వాయర్ అనుసంధానం రాజీవ్ లింకు కెనాల్ ద్వారా సంవత్సర కాలమైన గోదావరి జలాలు రాలేదని ప్రత్యామ్నాయ మార్గాల్లో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు తరలించాలని కోరారు. పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ లో 17 అడుగుల నీటిమట్టం ఉందని, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వరద నీరు వస్తుందని వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి సాగు దము చేసి వడ్లు చలే విధానం ఎక్కువ ఉందని వెంటనే సాగు నీరు పూర్తిస్థాయిలో అందించాలి అని కోరారు, అనంతరం ఇరిగేషన్ అధికారులు కు ప్రదర్శన గా వెళ్ళి వినితి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, కురుకుంట్ల శ్రీనివాసరావు,హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి పురుషోత్తం, చింత నిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, వడ్లమూడి మధు , పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి వెంకట్, మాడపాటి రామారావు, మచ్చా కృష్ణమూర్తి,కామినేని రవి,చిత్తారు మురళి,యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ,గోడ్ల లక్ష్మయ్య, మేడురి కృష్ణ మూర్తి, శీలం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగుర వేయాలి

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 11: త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్ కుమార్ అధ్యక్షతవహించగా, రాజయ్య హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించి, కడయం శ్రీహరికి తగిన గుణపాఠం చెప్పడానికి కార్యకర్తలు కసితో పనిచేయాలని సూచించారు. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నీజాయితిగా పని చేసిన పార్టీగా బీఆర్ఎస్ కు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన పదిహేడు నెలల నుండి ప్రజలకు చేసింది ఏమి లేదని, బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలనే కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కడియం శ్రీహరి రాజకీయ జీవితమే వెన్నుపోట్ల చరిత్రగా మిగిలి పోయిందని ఎద్దేవా చేశారు. కడియం పోకడతో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అసంతృప్తిగా ఉన్నారని, అందరూ కలిసికట్టుగా పని చేసి సానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ఇన్చార్జి వై,కుమార్ గౌడ్, ఆకుల కుమార్, గైని శ్రీనివాస్, పెండ్లి మల్లారెడ్డి, గూడ కిరణ్ కుమార్, కావటి రాజయ్య సునీత, గవ్వాని నాగేశ్వర రావు, ముప్పిడి శ్రీనివాస్, మహమ్మద్ రహీమ్ పాషా, మమత, బాలకృష్ణ, దేవర యాకయ్య, మినుముల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ రంజాన్, హరీష్, బాబురావు, మహమ్మద్ గౌస్, తదితరులు పాల్గొనారు.

## బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు




హర్షిస్తూ ..గాంధీ భవన్ లో ప్రెస్ మీట్లో పాల్గొన్న..

టిపీసీసీ అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ మెంబెర్ డాక్టర్ లోకేష్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ.... గాంధీ భవన్ లో బీసీ నాయకులు సంబరాలు చేసి ప్రెస్ మీట్ నిర్వహించారు. సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ.....గాంధీ భవన్ లో ప్రెస్ మీట్‌కె కేశవ రావు ప్రభుత్వ సలహాదారు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వాకిటి శ్రీ హరి ఎమ్మెల్యే శంకరయ్య వారు తో కలిసి ప్రెస్ మీట్ లో టిపీసీసీ అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ మెంబెర్ డాక్టర్ లోకేష్ యాదవ్ పాల్గొన్నారు.

## సాయి బాబా వారికి 108 కళాశాలతో అభిషేకం..

- మహా పూర్ణాహుతి మాల దీక్షా విసర్జన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /వైరా (అక్షరంన్యూస్)

వైరా శ్రీ షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు శుక్రవారం ఆషాడ బహుళ పాడ్యమి రోజున బాబా వారికి 108 కలిశాలతో నది జలాలతో ఓష దిన్నపన విగ్రహ నయనము అభిషేకం నిర్వహించారు. అనంతరం మహా పూర్ణహుతి నిర్వహించారు. 11 రోజుల నుండి శ్రీ షిరిడి సాయి మాలధారణ దీక్షలు నిర్వహించిన సాయి భక్తు లచే శ్రీ తాటి కొండాల ఆదిత్య అనంతరామ శర్మ మాల దీక్షా విసర్జన విరమింప చేసి పండితుల ఆశీర్వచనం అందించారు. మహాపూర్ణ హుతి కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు మిట్టపల్లి నరసింహారావు సుధారాణి మరియు మాల ధారణ భక్తులచే నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనం తీర్థ ప్రసాదములు అందించారు. 12 రోజులు సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ తాటికొం డాల అనంత రామశర్మకు ఆలయ కమిటీ సభ్యులు పట్టు వస్త్రాలతో అందించి సత్కరించారు భిక్షాటన కార్యక్రమంలో అందరి స్వాములు కంటే అధిక విరాళం అందించిన రాయల అన్నపూర్ణ కు కమిటీ వారు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ దంపతులు సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు మిట్టపల్లి నరసింహారావు సుధారాణి దంపతులు గుంటి పద్మ రాయల అన్నపూర్ణ మిట్టపల్లి రాజ్యలక్ష్మి మిట్టపల్లి మహాలక్ష్మి వజ్జినేపల్లి సునీత రాయలరోజా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎంను బలోపేతం చేయడానికి కృషి చేయాలి



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 11: సిపిఎంను గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని కుర్చపల్లిలో రెండు రోజుల పాటు నిర్వహించే సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కులం.. మతం.. మతోన్మాద ప్రమాదం..ప్రతిఘటన అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు, యాదగిరి వివరించారు. అంతకు ముందు సీనియర్ నాయకుడు కాసాని వెంకన్న సిపిఎం జెండాను ఆవిష్కరించారు. కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్. కాసాని పుల్లయ్య, మంచాల మల్లేష్, మైలారపు వెంకటేశ్వర్లు, శాగ యాదగిరి, ఇంజ వెంకటస్వామి. పొదల లవకుమార్, బీమగోని చంద్రయ్య, వారాల రాజు, నరేష్, పులిగిల్ల రాజు తదితరులు పాల్గొన్నారు..

# ముస్తాబాద్ మండలంలో ఘనంగా బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -11(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండలకేంద్రం లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలను ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మంగళ గడ్డ ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. స్థానిక వివేకానంద విగ్రహం వద్ద మిఠాయిలు పంచిపెట్టారు ప్రధాన కూడలి వద్ద కేకు కట్ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగారని అన్నారు. భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన విస్తరించడంలో బండి సంజయ్ కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యకర్తకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ ముందుంటారన్నారు. అటు కేంద్రమంత్రిగా ఇటు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా సక్రమంగా బాధ్యతను నిర్వహిస్తూ గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం ఆయన గొప్ప మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకున్నారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉత్తమ సర్జన్ గా డా. పెంచలయ్య

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-11(అక్షరం న్యూస్)**



అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖ ప్రభుత్వ సర్జన్ డా. పెంచలయ్య కి ఉత్తమ సర్జన్ గా ప్రశంసా పత్రం అందజేశారు. గత సంవత్సరం జిల్లాలో అత్యధిక ఆపరేషన్లు చేసినందుకు ఈ పురస్కారం అతనికి లభించింది. ఇదే పురస్కారాన్ని గతంలో ఐదు సార్లు వివిధ ప్రాంతాల్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రజిత, పోగ్రాం ఆఫీసర్లు డా. ఏంజెలీనా, డా. అనిత, డా. సంపత్, డా. గీతాంజలి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాభి రామ్ సంస్మరణ సభకు హాజరైన ఖని మెజీషియన్లు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవల దివంగతులైన ప్రముఖ ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బివి పట్టాభిరామ్ సంస్మరణ సభను శుక్రవారం హైదరాబాద్ సత్యసాయి నిగమాగమంలో 'పట్టాభి జీవితోత్సవం' పేరిట నిర్వహించగా ఖని మెజీషియన్లు మేజిక్ రాజా, హరి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇంద్రజాల వ్యాప్తికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు, ప్రజలకు మానసిక సమస్యలు తొలగించి మనో స్థైర్యాన్ని కలిగించారన్నారు. ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన మెజీషియన్లు మల్లేశం, యతిరాజ్, ఎంఏ కరీం, పూర్ణ చందర్, బాంబుల శీనన్న తదితరులు పాల్గొన్నారు.

# హిందు ముస్లింలు వేర్వేరనే భావన ఉండొద్దు

- మక్కాను మరిపించేలా మజీద్‌ను పునరుద్దరించిండు
- పండుగలను కలిసి జరుపుకునే సంస్కృతి మనదే
- జాఫర్ అంటేనే స్పెషలైజేషన్‌కు నిదర్శనం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 11 అక్షరం న్యూస్:**

హిందువులు వేరు ముస్లింలు వేరు అనే భావన ఎవరిలో ఉండొద్దని, అలాంటి భావనను రూపుమాపాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఎం ఎన్ టి బ్రిక్స్ అధినేత ఎండీ జాఫర్ ఆధ్వర్యంలో పునరుద్దరించిన జామా మజీద్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థనా మందిరాలు అంటేనే మనశాంతి లభిస్తుందనే భావం ఉంటుందన్నారు. హిందువులు ముస్లింలు క్రైస్తవులు దేవుడి అనుగ్రహంతో మనశాంతి లభిస్తుందని వెళ్తుంటారని, అలాంటి ప్రార్థనా మందిరాల్లో చిన్ని చిన్న వసతుల్లేక దేవుడిని తలచుకునే వెళ్లిపోతుంటారని అన్నారు. కానీ ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ నాయకులు జాఫర్ జామా మజీద్‌ను సొంత ఖర్చులతో పునరుద్దరించి దేవుడు స్పష్టంగా అనుగ్రహించే వాతావరణం కల్పించారని కొనియాడారు. ముఖ్యంగా ఇక్కడి వాతావరణం మక్కాను తలపించే విధంగా ఉందని ఆయన అభినందించారు. జాఫర్ అంటేనే స్పెషలైనేషన్‌కు నిదర్శనంగా నిలుస్తాడని ఆయన అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గంగా జమున తహజీబ్ తరహాలో అన్ని మతాలు కలిసి ఉండాలని పిలుపునిచ్చారని, పదేండ్ల పాలనలో అన్ని పండుగలను కలిసి జరుపుకున్నామని, ఇలాంటి సంస్కృతి కేవలం తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, కులాలకు మతాలకు అతీతంగా పెరిగిన తానకు అందరూ సమానమేనని ఆయన తెలిపారు. అందరి ఆశీస్సులతో ఈ స్థాయిలో ఉంటూ తనవంతు సాయం, సేవలు అందిస్తున్నానని అన్నారు.

# ఈ హెడ్మాస్టర్ మాకొద్దు సారు..



**హెడ్మాస్టర్ పై చర్యలేవి. హెడ్మాస్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి : అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజమ్మ..**

**వికారాబాద్, జులై 11,అక్షరం ప్రతినిధి:**



పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆయన గోవిందు, రాక్షసంగా వ్యవరిస్తూ పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. పిల్లలకు అక్షయపాత్ర నుంచి వచ్చే మురుకులు లాంటి స్నాక్స్ కూడా వదలడం లేదు, ఇప్పటికే లక్ష రూపాయలకు పైగా పాఠశాల నిధులు దోచుకున్నాడు. ఇలాంటి హెడ్ మాస్టర్ మా గ్రామంలో ఉండరాదని వెంటనే ఆయనను ట్రాన్స్ఫర్ చేయాలని వికారాబాద్ మండలం, మైలార్ దేవనపల్లి గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె ఈనెల 2వ తారీఖునే హెడ్మాస్టర్ తీరుపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికీ దాదాపు పది రోజులు కావస్తున్న ఆయనపై ఇలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి విచారణ జరిపి వెళ్లినప్పటికీ ఇప్పటికీ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె అన్నారు. వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి ఆయనను వెంటనే మా గ్రామం నుంచి తొలగించాలని కోరారు.

**అక్షయపాత్ర నుంచి వచ్చే స్నాక్స్ కూడా సార్ కారులోనే పెట్టాలి..!**

మైలర్ దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గోవింద్ అనే హెడ్మాస్టర్ తీరుపై గ్రామస్తులు అనేక రకాలుగా ఆరోపిస్తున్నారు. పాఠశాల విద్యార్థుల నిర్వహణకు ఖర్చు చేయాల్సిన డబ్బులు తానే దోచుకున్నాడు అనే ఆరోపణలు ఉన్నాయి. అందులో నుంచి పాఠశాల నిర్వహణకు రూ.50,000, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పించేందుకు రూ.15000, స్నాక్స్ కోసం రూ.9,690, ఆట వస్తువులకు రూ.25,000, బడిబాట కార్యక్రమానికి రూ.1,000 తదితర మొత్తం పనులకు కలిపి రూ.1,07,190 నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తున్నారు. అలాగే చివరి అక్షయపాత్ర ద్వారా వచ్చే మురుకులు (స్నాక్స్) వస్తే విద్యార్థులు భయంతో వెంటనే తీసుకెళ్లి సారు కారులో పెట్టాలి. అతడు ఆయన పిల్లలు, కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి తినాలి తప్ప ఎవ్వరు మురుకులు తినకూడదు అనే రూల్ పెట్టాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలుకు ఎవరైనా పంచ కట్టుతో వచ్చి మెట్లు ఎక్కబోతే చాలు.. చిచి ఇలాంటి డ్రెస్సులు వేసుకొని స్కూల్ కి వస్తారా..? ముందు ఇక్కడి నుంచి వెళ్లండి అంటూ తిట్టి పంపించిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరించి, పిల్లల కోసం వచ్చే అన్నాన్ని, స్నాక్స్ ను కూడా దోచుకునే దొంగ హెడ్మాస్టర్ మాకు వద్దు అంటూ విద్యార్థులు సైతం నిర్భయంగా చెప్పడం గమనార్హం. కావున ఇప్పటికైనా హెడ్మాస్టర్ పై వెంటనే చర్యలు తీసుకొని, గ్రామానికి నూతన హెడ్మాస్టర్ ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ళి11/7 7:29 తణ్మయి శ్రీ: హెడ్మాస్టర్ పై చర్యలు ఏవి ఈ హెడ్మాస్టర్ మాకొద్దులిహెడ్మాస్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి : అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజమ్మ..లి

వికారాబాద్ : పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవిందు, రాక్షసంగా వ్యవరిస్తూ పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. పిల్లలకు అక్షయపాత్ర నుంచి వచ్చే మురుకులు లాంటి స్నాక్స్ కూడా వదలడం లేదు, ఇప్పటికే లక్ష రూపాయలకు పైగా పాఠశాల నిధులు దోచుకున్నాడు. ఇలాంటి హెడ్ మాస్టర్ మా గ్రామంలో ఉండరాదని వెంటనే ఆయనను ట్రాన్స్ఫర్ చేయాలని వికారాబాద్ మండలం, మైలార్ దేవరం పల్లి గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె ఈనెల 2వ తేదిన ప్రధానోపాధ్యాయులు తీరుపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికీ దాదాపు పది రోజులు కావస్తున్న ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి విచారణ జరిపి వెళ్లినప్పటికీ ఇప్పటికీ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె అన్నారు. వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి ఆయనను వెంటనే మా గ్రామం నుంచి తొలగించాలని కోరారు.

అక్షయపాత్ర నుంచి వచ్చే స్నాక్స్ కూడా సార్ కారులోనే పెట్టాలి..!

మైలర్ దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గోవింద్ అనే హెడ్మాస్టర్ తీరుపై గ్రామస్తులు అనేక రకాలుగా ఆరోపిస్తున్నారు. పాఠశాల విద్యార్థుల నిర్వహణకు ఖర్చు చేయాల్సిన డబ్బులు తానే దోచుకున్నాడు అనే ఆరోపణలు ఉన్నాయి. అందులో నుంచి పాఠశాల నిర్వహణకు రూ.50,000, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పించేందుకు రూ.15000, స్నాక్స్ కోసం రూ.9,690, ఆట వస్తువులకు రూ.25,000, బడిబాట కార్యక్రమానికి రూ.1,000 తదితర మొత్తం పనులకు కలిపి రూ.1,07,190 నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తున్నారు. అలాగే చివరి అక్షయపాత్ర ద్వారా వచ్చే మురుకులు (స్నాక్స్) వస్తే విద్యార్థులు భయంతో వెంటనే తీసుకెళ్లి సారు కారులో పెట్టాలి. అతడు ఆయన పిల్లలు, కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి తినాలి తప్ప ఎవ్వరు మురుకులు తినకూడదు అనే రూల్ పెట్టాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలుకు ఎవరైనా పంచ కట్టుతో వచ్చి మెట్లు ఎక్కబోతే చాలు.. చిచి ఇలాంటి డ్రెస్సులు వేసుకొని స్కూల్ కి వస్తారా..? ముందు ఇక్కడి నుంచి వెళ్లండి అంటూ తిట్టి పంపించిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరించి, పిల్లల కోసం వచ్చే అన్నాన్ని, స్నాక్స్ ను కూడా దోచుకునే దొంగ హెడ్మాస్టర్ మాకు వద్దు అంటూ విద్యార్థులు సైతం నిర్భయంగా చెప్పడం గమనార్హం. కావున ఇప్పటికైనా హెడ్మాస్టర్ పై వెంటనే చర్యలు తీసుకొని, గ్రామానికి నూతన హెడ్మాస్టర్ ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు..

## కాంగ్రెస్ కేకే మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-11(అక్షరం న్యూస్)**





అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముస్తాబాద్ మండల కేంద్రం, గూడెం, కొండాపూర్ గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రతి పేదవాడికి ఇస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేసింది అన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని వాటిని పూర్తి చేసి అర్హులైన పేదవాళ్లకు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారుబి ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆనాడు గత ప్రభుత్వం నిజమైన అర్హులకు కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అనర్హులకు ఇచ్చారు అందులో ఆరు ఖాళీగా ఉండటంతో అధికారులు గుర్తించి నిజమైన అర్హులను వారి ఎంపిక చేసి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.

ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ. ఐదు లక్షలు ఇస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరిట పేదలను మోసం చేసిందన్నారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల అమలుకు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకుంటుంది అనే అక్కస్సుతో ఇక్కడ ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల పైన ఇష్టానుసారంగా మాట్లాడడం చూస్తుంటే అధికారం కోల్పోయాక ఆయన మతి పూర్తిగా పోయినట్టు కనిపిస్తుంది అని ఏద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు మరియు మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారి చే పెట్రోల్ బంకులు, ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేపిస్తూ వారికి వారి కాళ్లపై నిలబడేలా ఆర్థిక చేతన అందించే ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అన్నారుబి దేశానికి వెన్నుముకైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు భరోసా కింద పెట్టుబడి సహాయాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, రాబోయే మూడు సంవత్సరాలలో కూడా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అన్నారు అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారుబి ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాల్ రెడ్డి ఇసుక, మట్టి మైనింగ్ గురించి కలెక్టర్ దృష్టికి తీసుకరాగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా ఆదేశాలు ఇచ్చారు అనంతరం గూడెం గ్రామం పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముస్తాబాద్ గూడెం కొండాపూర్ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు మరియు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ డ్రైవర్లకు జీతాల పెంపు

## రామగుండంలో జరిగిన చర్చల్లో కీలక ఒప్పందం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




ఎన్ టి పి సి రామగుండం తెలంగాణ ప్లాంట్లలో కాంట్రాక్టు డ్రైవర్లకు వేతనాలు అలవెన్సులు పెంచడం పట్ల ఎట్టకేలకు శుక్రవారం ఏ ఎల్ స వద్ద ఒప్పందం జరిగింది.. వీరి వేతనాల్లో పెంపు జరుగుతూ, స్కిల్డ్ వర్కర్ల స్థాయికి తగినట్టు కనిష్ఠ వేతనాలు చెల్లించాలని అధికారిక ఒప్పందం కుదిరింది. రామగుండంలోని ఎన్టీపీసీ కార్యాలయంలో యూనియన్ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఒప్పందం మేరకు:డ్రైవర్లకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నైపుణ్య కార్మికుల కనిష్ఠ వేతనాలు అమలవుతాయి. ప్రతి డ్రైవర్‌కు బోనస్ (8.33%), సెలవుల ఇన్‌క్యాష్‌మెంట్ (5%), రీట్రెంచ్‌మెంట్ పరిహారం (4.11%), జాతీయ సెలవు భత్యం (0.96%)తో కలిపి మొత్తంగా 18.4% అదనపు చెల్లింపు జరుగుతుంది. అన్ని చెల్లింపులు డ్రైవర్ల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమ చేయాల్సి ఉంటుంది. ప్రతి డ్రైవర్‌కు సేఫ్టీ షూలు ఇచ్చే భాధ్యత కాంట్రాక్టర్లదే. పిఎఫ్, ఇఎస్ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయబడింది. ఎన్టీపీసీ లోపల డ్రైవర్ల కోసం విశ్రాంతి గదులు, మంచినీటి వసతులు ఏర్పాటు చేయనున్నారు. ఈ చర్చల్లో పాల్గొన్నవారు:యూనియన్ ప్రతినిధులు: ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు భూముల చందర్‌ఎర్రకున శ్రీనివాస్, కికిరణ్ కొప్పర్లపెండి మదన్‌కాంట్రాక్టర్ల ప్రాతినిధ్యం:ఎంఎస్ఆర్ ముప్పా, ఆబీ. సాయిఈ ఒప్పందంపై అందరూ సంతకాలు చేయడంతో ఇది అధికారికంగా అమల్లోకి వస్తుంది. భవిష్యత్తులో విడుదలయ్యే అన్ని టెండర్లలో ఈ నిబంధనల్ని తప్పనిసరిగా చేర్చాలని ఎన్టీపీసీ ప్రతినిధులు హామీ ఇచ్చారు. వాహన ఓనర్లు డ్రైవర్ల పట్ల సానుభూతితో వ్యవహరించి వేతనాలు పెంచడం పట్ల ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూముల చందర్ హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ కట్ట మైసమ్మ తల్లికి, వెండి కిరటం

## .... రంగు కవిత శ్రీనివాస్ దంపతుల వితరణ

**పెద్దపల్లి టౌన్ జూలై 11 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ చెరువు సమీపము లోని శ్రీ కట్ట మైసమ్మ తల్లికి వెండి కిరీటాన్ని పెద్దపల్లి పట్టణానికి చెందిన, జువెలరీ వ్యాపారి, రంగు కవిత శ్రీనివాస్ వెండి కిరాటాన్ని ఆలయ పూజారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పూజలు పాలాభిషేకం చేసి అమ్మవారికి వెండి కిరీటాన్ని బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాలు ఉత్సాహాలు ఘనంగా జరుగుతున్నాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారని భక్తులు కోరుకున్న మొక్కులు వారికి జరగాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గండు రంగయ్య తాజా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్ సయ్యద్ మస్రత్ బొడ్డుపల్లి రామ్మూర్తి దొడ్డుపల్లి జగదీష్ బొడ్డుపల్లి నవీన్ బొడ్డుపల్లి సంపత్ ముక్కెర రాజేశం భూతగడ్డ అజయ్ చంద్రగిరి రవి బొడ్డుపల్లి అశోక్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

## – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**రాజన్న సిరిసిల్ల,/ముస్తాబాద్/ జూలై– 11:(అక్షరం న్యూస్)**



పారదర్శకంగా లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డె న్స్‌లో ముస్తాబాద్ , గూడెం, కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల లాటరీ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లా



డుతూ, 94 ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రొసీడింగ్స్ అందిస్తామని, ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల వద్ద రోడ్డు, ప్లంబింగ్ పనులు నిర్మించాల్సి ఉందని వీటి నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు కలెక్టరేట్ నిధుల నుంచి మంజూరు చేసి నెల రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పనకు ఇసుక, మోరం (మట్టి) సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ సంబంధిత లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో సాండ్ ట్యాక్సీ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 200 మంది యువకులకు వాహనాలు అందించే వారి ద్వారా ఇసుక మట్టి తరలింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గూడెం గ్రామం పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తాలారీ రాణి నర్సయ్య, పీడీ,హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, తహసీల్దార్ సురేష్,, ఎంపీడీవో బీరయ్య సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారి సందర్శన



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూలై 11, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి శిక్షణ కార్యక్రమం ను శుక్రవారం రోజు జిల్లా విద్యాధికారి డి. మాధవి సందర్శించారు .ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరుస్తూ విద్యార్థులందరికీ తెలుగు, ఆంగ్లంలో, చదవడం రాయడం తో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని సూచించారు. 2024 సర్వే రిపోర్టు ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలోనే పెద్దపెల్లి జిల్లా అత్యుత్తమ స్థాయిలో నిలిచిందని, తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవ తరగతి ఫలితాలలో ద్వితీయ స్థానాన్ని, ఆరవ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానంలో, తొమ్మిదవ తరగతిలో తృతీయ స్థానాన్ని సాధించినందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరి కి అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ రాజయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు టి దివాకర్ , ఎస్ రత్నాకర్ రెడ్డి, వి. కవిత, మండలంలోని ఉపాధ్యాయులు, ఎమ్మార్పీలు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బిజెపి శ్రేణులు



**ఓదెల/ పెద్దపల్లి జూలై 11 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బండి సంజయ్ జన్మదిన పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు నిర్వహించి కొలనూరు ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ మిఠాయిలు పంపిణీ చేశారు అదేవిధంగా కొలనూర్ అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బండి సంజయ్ ఇంకా ఉన్నత పదవులకు అలంకరించి తెలంగాణ ప్రజానీకానికి మంచి సేవ చేయాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఇంకెన్నో జరుపుకోవాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కైరునిసా తాజ్, పుల్ల సదయ్య గౌడ్, కొంగర అనిల్, అనిల్ రావు, పృథ్వీరాజ్, కారంగుల నవీన్, దేవరకొండ శ్రీనివాస్ చారి, దాత రాకేష్ గొడుగు బిక్షపతి చిన్నాల సుమన్ రాజు, గోపగోని తిరుపతి, మడపు శ్రీకాంత్, ఉప్పు శ్రీకాంత్, రాకేష్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం– డి.యం.ఎస్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 11 అక్షరం న్యూస్:**

ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తతో విధులు నిర్వహించాలని హైదరాబాద్ రీజియన్–2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్.నాగేశ్వరరావు అన్నారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సి.ఎస్.సి.ఓ.ఎ క్లబ్ నందు శుక్రవారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన 19వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశానికి హాజరై పలు సలహాలు, సూచనలు అందజేశారు. సమావేశంలో భాగంగా ముందుగా ఓ.సి.పి–2 ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ గత త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏరియాలో, అదేవిధంగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన వివిధ రకాల ప్రమాదాల గణాంకాలు తెలియజేశారు. ఏరియాలో ప్రమాదాలు జరగకుండా భద్రతా పరంగా వివిధ గనులు, విభాగాలలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. తదుపరి వివిధ గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వారి తనిఖీలో దృష్టికొచ్చిన విషయాలను తెలియజేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తరఫున హాజరైన అధికారులు మాట్లాడుతూ వారి తనిఖీలో దృష్టికొచ్చిన అంశాలు తెలియజేసి, పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్లు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ డి.జి.ఎం.ఎస్. అధికారులు అందించిన సూచనలు తప్పకుండా పాటిస్తామని, భద్రతాపరంగా లోటు పాట్లు రాకుండా చూస్తామని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదుపరి గనుల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ వారి రోజూ వారి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేవని, పని ప్రదేశాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి సి.హెచ్.వెంకటరమణ, మాట్లాడుతూ భద్రతా పరంగా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు వారి సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. కార్పొరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూధన్, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డి.ఎం.ఎస్.(మైనింగ్) ఎన్.నాగేశ్వరరావు, డి.ఎం.ఎస్(ఎలక్ట్రికల్) రాజ్ కుమార్ మాట్లాడుతూ భద్రత పట్ల నిర్లక్ష్యం చేయొద్దని, పని ప్రదేశాలను ఎప్పటికప్పుడూ తనిఖీ చేస్తూ ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రత విషయంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని, విషయాలను యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రమాదరహిత వాతావరణం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా త్రాగునీరు లాంటి కనీస సదుపాయాలపై దృష్టి పెట్టాలని, సౌకర్యాలలో ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా చూడాలని కోరారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉద్యోగులందరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని కోరారు. భద్రత విషయంలో యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని, భద్రతా పరంగా ఎప్పటికప్పుడు డి.జి.ఎం.ఎస్. వారు అందజేసే ఆదేశాలు, సూచనలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు అధికారులు, సూపర్వైజర్ల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. సిబ్బంది కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంట్రాక్టర్ల ఉద్యోగుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడ్రియాల గనిలో భద్రతా ప్రమాణాలు పెంచుకొని జాతీయ భద్రతా పురస్కారాన్ని గెలవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డిడియంయస్ (మైనింగ్) కె. ప్రేమ్ కుమార్, డిడియంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ, డిడిఎంఎస్ (మెకానిక్) దిలీప్ కుమార్, అనికేత్ సింగ్, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజియం లు బండి సత్యనారాయణ, యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ రావు, వివిధ గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, విభాగాల అధిపతులు, అధికారులు, సేఫ్టీ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 11 అక్షరం న్యూస్**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ముదిరాజ్ సంఘం నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సెంటనరి కాలనీ ముదిరాజ్ సంఘం అడ్వైజర్ గా ఎద్దు కుమార్, అధ్యక్షుడిగా నూనె రామచందర్, ఉపాధ్యక్షులుగా చిట్టి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్ట రాములు, కోశాధికారిగా మత్త మారి, రవి నూనె సంపత్ కుమార్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 16 బుధవారం రోజున పెద్దమ్మతల్లి బోనాలు ఉన్నందున సెంటినరీ కాలనీలోని ముదిరాజులందరూ సకాలంలో విచ్చేసి బోనాల పండుగను విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు అలాగే నన్ను సెంటనరి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా నామీద నమ్మకంతో నియమించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు ఇచ్చిన బాధ్యతలను నా శాయశక్తుల సంఘం కోసం కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తీగేల భూమయ్య, గుర్రల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను కించపరిచిన ఆంధ్ర మాధవ్ క్షమాపణలు చెప్పాలి

## – బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సురేందర్ రావు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై –11(అక్షరం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్రాన్ని దేశ పటంలో విస్మరించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు మాధవ్ క్షమాపణలు చెప్పాలని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేసారు. శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రావు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్బంగా మండల నాయకులు మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, ఏపీ మంత్రి లోకేశ్‌కు ఇచ్చిన చిత్రపటంలో తెలంగాణ లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. 11 సంవత్సరాలుగా భారత దేశంలో నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని – ఎంతో గొప్పగా పాలించడం దానికి భారతదేశంలోనే పల్లె ప్రగతి కార్యక్రమానికి దేశం మొత్తం 32 అవార్డులు ప్రకటిస్తే – ఒక తెలంగాణ రాష్ట్రానికి 19 పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది అని, ఇలాంటి అనేక కార్యక్రమలతో దేశంలోనే మొదటి స్థానాన్ని కేసీఆర్ నాయకత్వంలో "శేభాష్"అని కేంద్రంతో అని పించుకున్న, రాష్ట్రం "తెలంగాణ"అని అన్నారు,– " ఏపీ బీజేపీ అధ్యక్షుడు – తెలంగాణ లేని భారతదేశ చిత్రపటాన్ని– ఏపీ మంత్రి కి ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రం అంటే బిజెపి వారికి ఎలాంటి వ్యతిరేకత ఉంది అనేది ప్రజలు అందరు గమనించాలని – కోరారు – ఈ చర్యను ముస్తాబాద్ మండల బీ ఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డబ్బేడ రాజు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణతో సహజ వనరుల సంరక్షణ


### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### ముస్తాబాద్ పీ.హెచ్.సీలో ప్రపంచ జనాభా దినోత్సవం

### ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు




**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్,/ జూలై – 11(అక్షరం న్యూస్)**



జనాభా నియంత్రణ తో సహజ వనరుల సంరక్షణ సాధ్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభా నియంత్రణకు యూఎన్ డీపీ ఆద్వర్యంలో 1989లో పలు కార్యక్రమాలకు నాంది పలికారని గుర్తు చేశారు. టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) 2.1 కంటే తక్కువ ఉండాలని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో (టీఎఫ్ఆర్)1.6 శాతం ఉందని వివరించారు. జనాభా నియంత్రణతో సహజ వనరుల పై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వనరుల సంరక్షణ తో భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అవగాహన శిబిరాలు నిర్వహించి,కుటుంబ నియంత్రణ తో లాభాలు, లైంగిక విద్య, మహిళలు, విద్యార్థులకు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత, వ్యాధుల పై వివరించాలని తెలిపారు. అర్హులైన పురుషులు, మహిళలకు సిరిసిల్ల, వేములవాడ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారని వెల్లడించారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పెంచలయ్య, వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్న జంటలు, ఒకరే సంతానం ఉన్న దంపతులను అభినందించారు. అనంతరం ర్యాలీ ని కలెక్టర్ ప్రారంభించారు. పిహెచ్ సీ లో తనిఖీ చేసి అన్ని వార్డుల్లో తిరిగి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్య సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పెంచలయ్య పోతుగల్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐ.పీ.ఎస్. పాఠశాలలో గోరింటాకు సంబరాలు

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జులై 11, అక్షరం న్యూస్.**




పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకోని గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు సందడి చేశారు. ఈ మేరకు ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయురాళ్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ప్రతీ ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆషాడ మాసంలో మహిళలు జరుపుకునే ఒక సాంప్రదాయ వేడుక అని. ఈ వేడుకలో మహిళలు గోరింటాకును చేతులకు, కాళ్లకు పెట్టుకుంటారని. ఇది ఒక సాంస్కృతిక, ఆరోగ్యపరమైన ఆచారమని,ఆషాడ మాసంలో వచ్చే వర్షాల వల్ల వాతావరణం చల్లగా మారుతుంది. ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవడం వలన చర్మవ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. శరీరంలోని వేడిని తగ్గించడానికి,చల్లదనాన్ని అందించడానికి గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహణ

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 11 అక్షరం న్యూస్‌బీ**

జూలై 14న అగ్నివీర్ ఎస్.ఏ.సి.జి.డి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అగ్నివీర్ ఎస్.ఎస్.సి. జిడి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో జూలై 14న 18 రకాల మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులకు కళ్ళు , పళ్ళు, చెవి, ముక్కు సంబంధించిన పరీక్షలను ప్రముఖ వైద్య నిపుణులు చేస్తారని, హైట్ ,వెయిట్ చెస్ట్ లాంటి పరీక్షలను మాజీ సైనికులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు ఏమైనా చిన్నచిన్న మెడికల్ సమస్యలు ఉన్నచో వాటిని అధిగమించి వారు మెడికల్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించడానికి పూర్తి అవకాశం ఉంటుందని తద్వారా అధిక సంఖ్యలో యువత సైన్యం , పారా మిలిటరీ బలగాలలోకి వెళ్లవచ్చని అన్నారు.ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని యువత వినియోగించుకొని సైన్యంలో సేవలందించాలని జిల్లా కలెక్టర్ కోరారు . యువత కోసం నిర్వహించే ఈ వైద్య పరీక్షల నిమిత్తము ఏ అభ్యర్థి నుండి ఎలాంటి డబ్బులు తీసుకోవడం జరగదని, ఈ వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా ఉంటాయని, ఈ అవకాశాన్ని వినియోగించదల్చుకున్న యువత తప్పకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ నిమిత్తం ఇతర వివరాలకై 8886304040, 9573688952 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బండి సంజయ్ జన్మదిన వేడుకలు..వ్యవసాయ కూలీలకు పండ్లు పంపిణీ చేస్తున్న జనార్దన్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 11 అక్షరం న్యూస్:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి స్వీట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నెలన్నర గడిచినా వర్షాల జాడలేదు

**ఎస్ఆర్ఎస్ పి కెనాల్ నీళ్ళు ఇచ్చి రైతులను ఆదుకోండి..**

**జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 11 అక్షరం న్యూస్:**

వానలు లేవు నీళ్లియ్యరు వ్యవసాయం సాగేదెట్ల అని రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ సీజన్ లో నెలన్నారా గడిచిన వర్షాల జాడలేదు సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో వున్నారు. వర్షం నీళ్ల పైన ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వర్షం పడేవరకు రైతులకు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ నీళ్లు ఒక దాపా ఇవ్వగలరని రైతుల పక్షాన ఈ ప్రభుత్వానికి అధికారులకు బి జె పి జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఉప్పుల కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కార్యక్రమం






**ఓదెల/ పెద్దపల్లి జూలై 11 (అక్షరం న్యూస్)**

బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోత్కపల్లి కేడీసీసీ బ్యాంకు అధికారులు ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ సేవల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూప్రతి విద్యార్థి బ్యాంకు సేవల పై పలు విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థులకు బ్యాంక్ ఖాతా ప్రారంభ విధానం, డబ్బు డిపాజిట్ లేదా విత్‌డ్రా చేయడం, క్రెడిట్ ఓచర్, డెబిట్ ఓచర్ వంటి అంశాలు ముఖ్యమని బ్యాంక్ ఖాతా ప్రారంభానికి అవసరమైన సర్టిఫికెట్లు, అవసరమని ఆన్‌లైన్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని వీడియో గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, ఇలా చేస్తే మీ బ్యాంక్ ఖాతా దొంగిలించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏటీఎం ద్వారా డబ్బు ఎలా తీసుకోవాలో, ఆన్‌లైన్ పేమెంట్స్ ఎలా సురక్షితంగా చేయాలో వివరించారు. డబ్బు పొదుపు అలవాటు, చేసుకోవాలని బ్యాంకుల్లో డబ్బు సురక్షితత ఉంటాయని విద్యార్థులకు సూచించారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రత్యూష, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్, బ్యాంక్ సిబ్బంది శ్రీకాంత్, భాస్కర్, శివకుమార్, రాము, పిఏ సిఎస్ సీఈఓ అంజి రెడ్డి, చైర్మన్ సుమన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయుడు సాంబయ్య మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణ మనందరి బాధ్యత

**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు**

**పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో వన మహోత్సవం -2025 కార్యక్రమం కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 11 అక్షరం న్యూస్:**

పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి పట్టణంలోని లిప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలి లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటి వాటినీ సంరక్షించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని, వాటికి తప్పనిసరిగా ట్రీ గార్డ్ వంటివి ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ వాటరింగ్ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.లిస్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి మొక్కలను కాపాడటం మనందరి బాధ్యతగా ప్రజలు ముందుకు రావాలని, మన పనిగా భావించి మొక్కలను పెంచాలని, అప్పుడే గ్రీనరీ పెరుగుతుందని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు ఎన్ని బతుకుతున్నాయి అనేది కీలకమని అన్నారు. ప్రస్తుతం నాటుతున్న 550 మొక్కలు వచ్చే సంవత్సరం నిర్వహించే వన మహోత్సవం నాటికి కూడా బతకాలని అన్నారు. ఐ.టీ.ఐ లో వాకర్స్ ఎక్కువగా ఉన్నారని, వీరి సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ను కోరారు. 10 లక్షల నిధులు మంజూరు చేసి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.పెద్దపెల్లి జిల్లా హెడ్ క్వార్టర్ లో నూతనంగా జరిగిన రొడ్డు నిర్మాణాల వెంబడి మొక్కలు నాటాలని అన్నారు.

ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా అటవీ అధికారి శివయ్య,ఆర్టీవో రంగారావు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్టు మానవాళికి ప్రగతికి మెట్టు

**ఆకుపచ్చని పెద్దపల్లి కోసం మనమందరం కలిసి అడుగెద్దాం**

**మన ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టే మన ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటాలి**

**అందమైన ఆరోగ్యకరమైన ప్రకృతిని మన భావి తరాలకు అందిద్దాం**

**వన మహోత్సవం ఒక ఉద్యమంలా జరగాలి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**పెద్దపల్లి టౌన్ జూలై 11 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ఐటీఐ కళాశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో మరియు డిఎఫ్ఓతో మున్సిపల్ కమిషనర్ తో కలిసి మొక్కలు నాటిరు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను అధికంగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని దానికి అనుగుణంగా పెద్దపల్లి లోని ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు 18 కోట్ల మొక్కలను నాటాలన్న బృహత్తర కార్యక్రమాన్ని ఈ సంవత్సరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందని దానికి అనుగుణంగా పెద్దపల్లిలో ప్రతి విద్యార్థి యువత తమ ఇళ్లలో పొలాల్లో ఎక్కడ తమకు స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని అలాగే ఇళ్లలో పెళ్లి అయిన పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ



కార్యక్రమాలు జరుపుకున్న ఆరోజుకు గుర్తుగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని సూచించారు పెద్దపల్లి నియోజకవర్గంలో ఈ సంవత్సరం అధ్యధికంగా మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలని ఆ లక్ష్యం మేరకు రోడ్ల పక్కన మరియు ఖాళీ ప్రదేశాల లో మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ వారి వారి ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది. అలాగే పెద్దపల్లి ఐ.టి.ఐ మైదానంలో ఉదయం మరియు సాయంత్రం వాకింగ్ చేసే వారికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మున్సిపల్ కమిషనర్ స్థానిక తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మున్సిపల్ సిబ్బంది, ఐ.టి.ఐ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగు పై రైతులకు అవగాహన

**... ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు ... డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ జిల్లా ప్రత్యేక అధికారి టి శేఖర్**

**పెద్దపల్లి ప్రతినిధి జులై 11 అక్షరం న్యూస్**



ఉద్యాన శాఖ పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటలు మరియు ఆయిల్ పామ్ పంటను సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ నుండి జిల్లా ప్రత్యేక అధికారి .శేఖర్ సూచించారు. పెద్దపల్లి జిల్లాలో రెండవ రోజు పర్యటన లో భాగంగా మంథని నియోజకవర్గంలోని కమాన్పూర్ మరియు ముత్తారం మండలంలో గుండారము, అడవి శ్రీరాంపూర్ ,ముత్తారం, ఓడేదు గ్రామాలలో ఉద్యాన పంటలైన టమాట, వంకాయ, బెండ, తీగజాతి కూరగాయలైన సొరకాయ, బీరకాయ మరియు ఆయిల్ పామ్ పంటలను క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది .ఇందులో భాగంగా ఆయిల్ పామ్ పంటను రైతులు పెద్ద ఎత్తున సాగు చేయాలని ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగా కూరగాయలు మరియు పూల తోటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని సూచించడం జరిగింది . అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని మూడు సంవత్సరాల కిందట నాటిన కళ్యాణపురాయమల్లు మరియు నంసాని సమ్మయ్య ఆయిల్ పామ్ తోటలు గెలలు కోతకి రావడం జరిగింది కావున తోటలను కూడా పరిశీలించడం జరిగింది. కమాన్పూర్ మండలంలోని గుర్రాల రాజయ్య గరిగంటి రాజేష్ మరియు పెండ్యాల ఓదెలు ,రవి ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగా కూరగాయల పంటలను మరియు శాశ్వత పందిర్ల నిర్మాణం పై సాగు చేసే ఉద్యాన పంటలను కూడా పరిశీలించడం జరిగింది.ఇందులో భాగంగా 2025 -26 సంవత్సరంలో కేటాయించిన పండ్ల తోటలో విస్తీర్ణ పథకం %వీ×ణ౦% స్కీం ద్వారా పండ్లతోటలైన మామిడి, జామ, అరటి, బొప్పాయి ,డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్లతోటలు మరియు కూరగాయ పంటలైన టమాట ,మిరప, వంకాయ వంటి కూరగాయలను మల్చింగ్ పద్ధతి ద్వారా 50% రాయితీ ,బిందు సేద్య పరికరాల పైన 90% రాయితీ, జిల్లాలోని సాగు చేసే రైతులకు అందేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన మరి పట్టు పరిశ్రమ శాఖ అధికారి సి. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసినందుకు గాను ఎకరం కి 4200 రూపాయలు అంతర పంటలకి రాయితీ కల్పించడం జరుగుతుంది. రైతులు అందరూ ఈ వానాకాలంలో ఆయిల్ పాం పంటను సాగు చేయాలని రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఏ. జ్యోతి , ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, అనిల్, రైతులు రాజేశ్వరరావు, సమ్మయ్య ,దేవేందర్,తదితరులు పాల్గొనడం

# గాయత్రి విద్యానికేతన్‌లో పేపర్ బ్యాగ్ డే కార్యక్రమం

**పెద్దపల్లి టౌన్ జూలై 11 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యతను గుర్తు చేస్తూ జులై 12 వ తేదీన నిర్వహించే ప్రపంచ పేపర్ బ్యాగ్ డే ను పురస్కరించుకొని శుక్రవారం రోజున పేపర్ బ్యాగ్ డే ఘనంగా నిర్వహించబడింది ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన పెంపొందించి పర్యావరణ హితమైన కాగితపు సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ సృజనాత్మకతను చూపిస్తూ స్వయంగా కాగితపు సంచులు తయారుచేయడమే కాకుండా పోస్టర్ ప్రదర్శనలు నినాదాలు నాటక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా పర్యావరణంపై వారి ఆలోచనను స్పష్టంగా వ్యక్తీకరించారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యత ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగ్‌లను ఉపయోగించడమే మొదటి అడుగు అన్నారు పర్యావరణ హితమైన పేపర్ బ్యాగుల తయారీలో విద్యార్థులు చూపిన సృజనాత్మకతను అభినందించారు కార్యక్రమం చివరిలో విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన పేపర్ బ్యాగ్‌లను ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు సందర్శకుల ముందు ప్రదర్శించారు ప్లాస్టిక్ వాడకం మానేయండి భూమిని పరిరక్షించండి అనే నినాదంతో పూర్తయిన ఈ కార్యక్రమం లో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఫ్రైడే.. ఫ్రైడే..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అన్ని డివిజన్ లలో ఫ్రై డే – డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వివిధ చోట్ల పర్యటించి పూల కుండీలలో , కూలర్ లలో , పాత టైర్లలో , డ్రమ్ములలో చాలా కాలంగా నిలువ ఉన్న నీటిని పార బోయించడంతో పాటు దోమలు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. దోమల నిర్మూలన కొరకు ఫాగింగ్ , ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రశాంత్ నగర్ ప్రజా మరుగు దొడ్డిలో సౌకర్యాలను పరిశీలించారు . ఆవరణ శుభ్రం చేయించారు. సిబ్బందిచే పి కె రామయ్య కాలనీ , ఖాజీపల్లి, అల్లూరు తదితర ప్రాంతాల్లో రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి చెట్లు , పొదలు తొలగించారు . ఫైవ్ ఇంక్ లైన్ ఏరియా వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , కుమార స్వామి , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ,వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్%ఁ% వైరా టౌన్ –1, ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 1.00లీల సుందరయ నగర్, మధు కాన్వెంట్, కాలేజీ,బ్రాహ్మణ పల్లి, బోడేపూడి కాలనీ, మధిర రోడ్,వాసవి సినిమా హాల్ మరియు ఎంపీడీవో ఆఫీస్ ప్రాంతంలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.సుందర్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషితో డబల్ బెడ్ రూమ్ ఇల్లుకు మౌలిక వసతులు పూర్తి..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /తల్లాడ (అక్షరంన్యూస్)**

ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని రేజర్ల, యతాలకుంట, పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లును సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి కృషి తో ప్రత్యేక శ్రద్ధతో మౌలిక వసతులు రోడ్లు, కరెంటు, డ్రైనేజి, మంచి నీటి సదుపాయాలు అన్ని పూర్తి చేశారు. గతంలో గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులను ఎంపిక జరిగిన సందర్భంగా ఆ లబ్ధిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్ధిదారులకు కేటాయించాలి అని ఖమ్మం జిల్లా కలెక్టర్ తెలియజేసిన. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పేద వాడికి ఇల్లు అందించాలి అని గతంలో పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మౌలిక వసతులు అధికారులు ద్వారా మాట్లాడి వారి ప్రత్యేక కృషి తో నిరుపేద లకు అందిస్తున్నందుకు లబ్ధిదారుల కుటుంబాల్లో ఎంతో సంతోషం. ఇది కేవలాం రాగమయి కృషి అని వారు ఈ సత్తుప్ల నియోజకవర్గం లో గెలవటం ప్రజలు కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించటం మా అదృష్టం అని లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమములోకల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్,కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, తల్లాడ ఆర్ ఐ భాస్కరరావు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాకొండ తాండలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకుభూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**వికారాబాద్, జూలై 11,అక్షరం ప్రతినిధి:**

దోమ మండల పరిధిలోనిరాకొండ తాండ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసిన రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రతి పేదవారికి, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇల్లు మంజూరైన వారు ప్రతి ఒక్కరు త్వరగా పనులను ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ , మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, చాపల శ్రీనివాస్, మజ్జి వెంకటయ్య, కొత్త చంద్రయ్య, కావలి రామచంద్రయ్య, రెడ్యా నాయక్, కావలి లక్ష్మయ్య, సంతోష్,మోహన్, తండావాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి టౌన్ జూలై 11 అక్షరం న్యూస్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్దపెల్లి పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోబిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లె సదానందం వల్లంపల్లి శ్రీనివాసరావు మౌటం నరసింహం బెజ్జంకి దిలీప్ ఈడి రవీందర్ గనవేన రాజేందర్ మోర మనోహర్ పెండాల కరుణాకర్ మంతెన కృష్ణ ఫణీం ముత్యాల సంతోష్ భూషణవేనా శ్రీనివాస్ గౌడ్ కొమురుశెట్టి రమేష్ మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు

## దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే
## విద్యార్థులు శ్రద్ధ నిబద్ధత క్రమశిక్షణతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్, జూలై 11,అక్షరం ప్రతినిధి:**

వికారాబాద్ మునిసిపల్ పరిధి శివారెడ్డి పేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన, కళాశాలలో వివిధ విభాగాలకు ఎన్నికల్లో నాయకులుగా ఎంపికైన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని,. విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ అన్నారు. న్యాయ, వైద్య, ఐటీ తరగతులు నిర్వహించేందుకు పరిపాలనపరంగా ఖచ్చితమైన చేయూతనందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు ఘనంగా సన్మానం తో పాటు 10 వేల రూపాయల నగదు పారితోషికాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్నికైన లీడర్లను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వసతి గృహంలోని భోజన శాలలో విద్యార్థినిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కందిపప్పు, రవ్వ నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందజేస్తున్న మెను వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ మహమూదా ఫాతిమా, రిటైర్డ్ డిఎండబ్ల్యుఓ హనుమంతరావు, స్థానిక నాయకులు హఫీజ్, అబ్దుల్ బషీర్, వెంకట్ రెడ్డి, ఫక్రుద్దీన్, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## హోంశాఖ సహాయ మంత్రి జన్మదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు..!!

### గోశాల కు ఆహారాన్ని ఏర్పాటు చేసిన రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి..!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, హిందూ సనాతన ధర్మ విలువల ఆరాధకుడు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం గౌతమీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ గారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది...ఆలయ అర్చకులు లిమురళీధర్ శర్మల నేతృత్వంలో హనుమాన్ అభిషేకం, హోమం, మరియు ఆశీర్వచనాలతో ఘనంగా నిర్వహించారు.దేశ భద్రత, హిందూ ధర్మ పరిరక్షణ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ గారి సేవల్ని కొనియాడుతూ ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి హాజరై, బండి సంజయ్ సేవా కార్యక్రమాలను గుర్తుచేసి వారి నాయకత్వం దేశానికి, రాష్ట్రానికి మరింత వెలుగు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలలో ఉన్న ఆవులకు ప్రత్యేక ఆహారాన్ని ఏర్పాటు చేశారు.. గోమాత పూజ నిర్వహించి పశు సంరక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది అన్నారు...ప్రజా సంక్షేమం, పశుసంరక్షణ, ధర్మ పరిరక్షణ కార్యక్రమాలు బండి సంజయ్ నాయక త్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ బీజేపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి,సిలువేరు అంజి, ఈదునూరి చిరంజీవి,అయోధ్య తిరుపతి,ఆంకరి భరత్,దండు సాయి పవన్,జక్కన బాలు ,సిలారపు కళ్యాణ్,బూడిద హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటలకు నిరందించాలని ఎమ్మెల్యే ద్వారా మంత్రికి విన్నవించాం..

### – తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు వెల్లడి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురవకపోవడం వలన తల్లాడ మండలంలో నారు పోసుకున్న గ్రామాలు మల్సూర్ తండా బిల్లుపాడు, వెంకటగిరి, మిట్టపల్లి, గొల్లగూడెం రైతులు అనేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కారణంగా ఎమ్మెల్యే ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీతారాం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీళ్లను వీలైనంత త్వరగా విడుదల చేసి పోసిన నారు పంటలను సకాలంలో కాపాడాలని విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, దుగ్గిదేవర రవీంద్ర , మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్కే జమాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా సాగు నీరు అందిస్తాం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 11: ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగు నీరు అందించడానికి కృషి చేస్తామ ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ ను రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి పంట కాలువల ద్వారా రైతులకు సాగు నీరు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్. నా మాల బుచ్చయ్య, తోటకూరి రమేష్, గొరిగె రవి, లోనే శ్రావణ్ కుమార్, తూముకుంట్ల సురేందర్ రెడ్డి, కుర్ర రాజు.మల్లారెడ్డి, ఊరుగొండ స్వామి, మొగిలి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని ఇద్దరినీ అన్నం ఫౌండేషన్‌కు తరలించిన వైరా ఏసిపి రెహమాన్...

### ఏసీపీ, ఎస్ఐ కు ప్రత్యేక అభినందనలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా పట్టణ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై భిక్షాటన చేస్తూ తిరుగుతున్న మహిళ ను ఒక వ్యక్తిని వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు చేరదీసి, సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ జీవితం కొనసాగిస్తు అన్న ఇద్దరిని రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రహదారి పక్కన నిద్రిస్తు చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో రోడ్లపై తిరుగుతుంటే పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి కడుపునిండా భోజనం పెట్టారు.ఆ ఇద్దరి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా వాళ్ళు మాట్లాడిన భాష అర్థం కాలేదని ఏసిపి రెహమాన్ తెలిపారు.అన్నం ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించారు.స్థానికులు ఏసీపీ రెహమాన్ నీ ఎస్సై రామారావుని, సిబ్బందిని అభినందించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారానే మానవ జన్మకు సార్థకత ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యం.....





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జూలై 15 నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి నివేదిక అందించాలి..
- 100 శాతం విద్యార్థులకు ఆధార్ నెంబర్ జనరేట్ అయ్యేలా చూడాలి...
- 95 శాతం పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థుల హాజరు లక్ష్యంగా కృషి..
- విద్యాశాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఎఫ్.ఆర్.ఎస్. అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు, ఎఫ్.ఎల్.ఎన్. పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, మౌళిక సదుపాయాల కల్పన, హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల ఇండెంట్, ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్, మౌళిక వసతుల కల్పన వివరాలు యూ.డి.ఐ.ఎస్.ఈ. లో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సి.ఎస్.సి. ద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు. జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని, ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఆధార్ అప్ డేట్ చేసిన తర్వాత 100 శాతం అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 71 శాతం ఎఫ్.ఆర్.ఎస్. (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా ఉపాధ్యాయుల, విద్యార్థుల నమోదు జరుగుతుందని అన్నారు. జీరో ఎఫ్ఆర్ఎస్, లో అటెండెన్స్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లా వ్యాప్తంగా కనీసం 95 శాతం ఎఫ్.ఆర్.ఎస్. విద్యార్థుల హాజరు శాతం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్. గణనీయంగా పెరగాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌళిక వసతుల కల్పన పెండింగ్ పనులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనులు పూర్తయినట్లు హెడ్ మాస్టర్, ఎస్.ఎం.సి. చైర్మన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతకాలు పెడితేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని అన్నారు. పాఠశాలలో పెండింగ్ ఉన్న మైనర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మనం పెట్టే డబ్బులు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా హెడ్ మాస్టర్ పకడ్బందిగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మన ఊరు మన బడి లో పెండింగ్ ఉన్న పెద్ద పనులు వివరాలతో రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని, దీనికి ప్రత్యేకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉపయో గిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం రావాలని, అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు యుద్ధ ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ , సీఎంఓ రాజశేఖర్, ఈఈ ఆర్ అండ్ బీ ఎం. పవార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసిన..

- జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి
- సూపరింటెండెంట్ డాక్టర్. యం. సురేందర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డా. యం. సురేందర్, శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి..

- అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలి..
- వైరా ఎస్సై పుష్పాల రామారావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 11/ వైరా (అక్షరంన్యూస్)

వైరాలోని సిరిపురం ఆటో స్టాండ్ వద్దఆటో యూనియన్ నాయకులు శుక్రవారం వైరా ఎస్సై పి రామారావును సన్మానించారు .ఈ సందర్భంగా ఎస్ఐపి రామారావు మాట్లాడుతూ ఆటో యజమానులు మరియు డ్రైవర్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటోల వద్ద ఎవరైనా అనుమానస్పదంగా కల్పిస్తే ప్రజలకు ఇబ్బంది కలిగించే వారి పట్ల వారిని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని రామారావు సూచించారు .ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు పలువురు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలి..

- విద్యా శాఖ అధికారులు కోరిన సమాచారం ఇవ్వట్లేదు..
- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ( ఎస్ ఎస్ ఎస్) బండ శ్రీధర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 జూలై /అక్షరం న్యూస్: సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్.టి.ఐ ఆక్టివిస్ట్ బోడికల ప్రేమ్ దయాళ్ జిల్లా విద్యశాఖ అధికారి వెంకటేశ్వర చారి ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీవో ఎంఎస్ నో.1 కి విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో సరైనా మౌలిక సదుపాయాలు ప్లే గ్రౌండ్స్ , ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండా ఇరుకు గదుల్లో పాఠశాలలు నిర్వహిస్తూ విద్యాసంస్థలు వ్యాపార సంస్థలుగా మారుతున్నాయని, పాఠశాలల విద్యాహక్కు చట్టం, ఫండమెంటల్ రైట్ అఫ్ ఎడ్యుకేషన్ ప్రమాదంలో పడుతుందని, తక్షణమే (ఎంఈఓ) లతో ప్రతిఒక్క ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ నిర్వహించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్స్ అమ్మకాలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను పాటించని విద్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని విద్యాసంస్థలను స్వయంగా తనిఖీలు నిర్వహించలని, తనిఖీలలో వారిని కూడా భాగస్వాములు చేయలని, చట్టాన్ని ఉల్లంఘించిన విద్యాసంస్థల గుర్తిపు రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇందులో భాగంగా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ కోరిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధిరులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసాల.మురళీ మోహన్, గంద్ర. జితేందర్ రెడ్డి, సద్దాం పాల్గొన్నారు.

## ప్రధాన వైద్య కేంద్ర భవనానికి ఆపద వచ్చింది



ఓదెల /పెద్దపల్లి జూలై 11 (అక్షరం న్యూస్) ఓదెల ప్రాథమిక ప్రధాన వైద్యశాలకు ప్రమాదం ముంచుకొచ్చింది మొన్న జరిగిన గాలివానకు ఏపుగా ఉన్న కొన్ని చెట్లు విరిగి వైద్యశాలపై పడ్డాయి ఇంత జరిగిన ఇప్పటివరకు దాని తీసిన దాఖలాలు కనబడటం లేదు దాన్ని హాస్పటల్ కు వచ్చే వారు ముక్కున వేలేసుకుంటున్నారు పెద్ద ప్రమాదం సంభవిస్తేనే హడావిడి చేస్తారా అధికారులు ఈ చెట్టు విరిగి హాస్పిటల్ పై పడ్డా ఇప్పటివరకు ఏ అధికారి స్పందించకపోవడం కొన్ని విమర్శలకు తావిస్తుంది ప్రభుత్వ భవనాల పైన చెట్లు విరిగి పడటం అది ఇంతవరకు తొలగించకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ భవనాల పక్కన ఉన్న చెట్లను తొలగించే ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య అభిమన్యు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 జూలై /అక్షరం న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాయకులతో సమావేశమవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ , బయ్య అభిమన్యు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న సైన్స్ విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు లేకపోవడంతో వారు ప్రయోగాలు చేయడంలో వెనుకంజలో ఉన్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని వారు ఖండించారు. కళాశాలలలో మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలో ఉండుట కారణంగా గోడలు తడిచి విద్యార్థులు కరెంట్ షాక్కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాటి స్థానంలో అదనపు గదులు అదన భవనాలు నిర్మించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఇన్ని సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండట కారణంగా విద్యార్థులు వీటిలో చేరడానికి ఎక్కువగా మొగ్గుచూపడం లేదని , సమస్యలను పరిష్కరించని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహిస్తామని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని వీరు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం టౌన్ నాయకులు సాయి సంతోష్ , కళాశాల నాయకులు అంజి , విగ్నేష్ , భరత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో విద్యా జాగృతి ఉద్యమం

- చదువుతోనే సమాజ సంస్కరణ, అభివృద్ధి సాధ్యం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 జూలై /అక్షరం న్యూస్: జ్ఞాన వ్యాప్తి తోనే సమాజం మంచి మానవతా విలువలు పెంపొందించ వచ్చని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామవరం అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ అన్నారు. పెనగడప పంచాయతీ లోని గౌతం పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన చరిత శ్రీ , శ్రావ్య , నాగలక్ష్మి అనే ముగ్గురు విద్యార్థినులకు జమాతే ఇస్లామి హింద్ తరుపున సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ కులమతాలకు అతీతంగా ప్రతియేటా విద్యా జాగృతి ఉద్యమం లో భాగంగా పేద విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సాహిస్తుంది అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురికి జమాత్ సభ్యులు అబ్దుల్ బాసిత్ కూతురు సాదియా జ్ఞాపకార్థం మొమెంట్స్ , తాటిపల్లి సేవ ట్రస్ట్ సహకారం తో నూతన దుస్తులు అందజేశారు, ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ వారు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సహాయసహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు మౌలానా అంజత్., హమీద్, షబ్బీర్, షమీం, తాజుద్దీన్, షేక్ అబ్దుల్ బాసిత్, మన్సూ షహరీష్, టీచర్లు కరీముల్లా, శాంతి శ్రీ, , శశికళ, బాలుసార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి..
- సేంద్రియ మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి..
- సేంద్రియ మార్కెట్ నందు ప్లాస్టిక్ వాడకం నిషేధం..
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సేంద్రీయ మార్కెట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు. మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు. వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా ఎరువులు, రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో సేంద్రీయ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండే పంటలను మనం సాగు చేయాలని అన్నారు. సేంద్రియ సాగు చేసే రైతులకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలు కూడా ఇక్కడ విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. దేశం మొత్తం మన రాష్ట్రంలో పండించిన పంట ఎగుమతి జరిగేలా చూడాలని అన్నారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, మట్టికి తగిన విధంగా సాగు చేయాలని, అనవసర మందులు రసాయనాలు వాడవద్దని మంత్రి సూచించారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూలి మంత్రి చొరవ కారణంగా ఖమ్మం నగరంలో సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. నగరంలో మొక్కలను నాటడం ద్వారా పచ్చని ఖమ్మం సాధ్యమవుతుందని, అదే విధంగా ప్రజలు సేంద్రియ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి వాడటం వల్ల మంచి ఆరోగ్యం పొందుతారని, ఇక్కడ టీ, కాఫీ నుంచి కూరగాయల వరకు అన్ని అవసరమైనవి దొరుకుతాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి కార్పొరేషన్ లో గత సంవత్సరం కాలంగా మూతబడిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రీయ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు. కార్పొరేటర్లు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల ద్వారా సేంద్రీయ మార్కెట్ ఏర్పాటుపై ప్రజలకు తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. సేంద్రియ మార్కెట్ లో నాణ్యమైన ఆహార పదార్థాలు దొరుకుతాయనే విశ్వాసం ప్రజలలో కల్పించాలని అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే రైతులు నేరుగా ఇక్కడ వచ్చి పంటలను అమ్ముకోవచ్చని, ఈ మార్కెట్ వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడంతో పాటు రైతులకు కూడా మంచి లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామిరెడ్డి, కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ హాస్పిటల్ అంబులెన్సు సేవలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

- జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం పూసుగుప్ప గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మితమైన మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్సు సేవలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.
- ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /11 జులై/ అక్షరం న్యూస్: చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించడం జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాటు, జిల్లా కలెక్టర్ జితేష్. వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం,కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని,కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదీవాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం,భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్,చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ. శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి కరకట్ట మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

- గోదావరి వరద పెరుగుతున్న సందర్భంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.
- పునరావాస కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి ప్రజలకు అవసరమైనట్టు సౌకర్యాలు కల్పించాలి.
- ప్రమాదంగా మారిన కరకట్ట పట్టించుకోని ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వం
- సిపిఐ యమ్ యల్ మాస్ లైన్ పార్టీ
- కే. రంగారెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 11 /అక్షరం న్యూస్ : గోదావరి నదికి వరద పెద్ద ఎత్తున పెరుగుతున్న నేపథ్యంలో %జూ×మీా% మాస్ లైన్ పార్టీ బృందం సందర్శించింది ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు నెవ్ఎష్ట్రవశ్రీుఖ% రంగారెడ్డి మాట్లాడుతూ. భద్రాచలం పట్టణ ప్రజలు ముఖ్యంగా కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ఎటపాక గ్రామం ప్రజలకి ప్రాణ ఆస్తి ,నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కరకట్టకు కట్టిన గోడలు కూలిపోయిన చోట్ల ,కృంగిపోయిన ,చోట్ల కట్ట మధ్యలో పగిలిన చోట్ల వెంటనే రిపేర్ చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. లేని యెడల తర్వాత జరిగే దుష్ పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించినారు. ఈరోజు వరద పెరుగుదల గురించి పత్రికల ద్వారా తెలుసుకొని పార్టీ ప్రతినిధి లే కాకుండా వరద బాధితులుగా , బాధ్యతతో ఒక ప్రతినిధి బృందం పర్యటించి పరిశీలించింది. కట్ట ఉత్తరం వైపు కట్ట మధ్యలో భారీ బీటలు కరకట్ట గోడలు కూలిపోవడం కట్టకు పేర్చిన రాళ్లు మట్టి కుంగిపోయిన దృశ్యాలు కనపడ్డాయి. ఒకచోట ఇప్పటికే నీరు లీకు అవుతున్నది వరద ఉధృతితో భద్రాచలం పట్టణ నీకి పొంచి ఉన్నది ఈ స్థితిలో కరకట్ట ఉండడానికి ప్రభుత్వము మరియు సంబంధిత అధికారుల తీవ్ర నిర్లక్ష్యమే కారణము ఇది సరికాదు కనుక వెంటనే ప్రభుత్వము మరియు సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే సహాయ చర్యలు ,పునరావాస చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ పర్యటన బృందంలో, సిపిఐ యమ్ యల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయి ,మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్, బుర్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆధార్ క్యాంపు ద్వారా 3,700కి పైగా ఆధార్ సమస్యలకు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 జూలై /అక్షరం న్యూస్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందనను పొందాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒకప్రకటన లో తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా వేలాది మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారు అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా మొత్తం కొత్త నమోదులు %-% 489, వయోవృద్ధుల సేవలు %-% 45, వికలాంగుల నమోదు %- 12, ట్రాన్స్జెండర్ నమోదు %-% 1, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు %-% 602, జనన తేదీ సవరణ లు ( డేట్ అఫ్ బర్త్ కేసెస్ ) %-% 5, ఆధార్ రద్దు కేసులు %-% 2 సాధారణ ఎంక్వయిరీలు %-% సుమారు 50 మరియు మొత్తం %-% 3,772 సమస్యలను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపకు పదివేలకు పైగా ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి అన్నారు. మండలాల వారీగా నిర్వహించే మెగా ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. నీ మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన రాష్ట్ర యుఐడిఐ బృందం మరియు ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది మరియు ఐటీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 11 /అక్షరం న్యూస్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది ఉధృతి పెరుగుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు.ఈ రోజు భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించి అక్కడ ఉన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.విపత్కర సమయాలలో ప్రజలకు అండగా ఉండేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.వరదల నేపథ్యంలో పోలీసు శాఖ తరఫున ఐదు డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

# హరితహారం చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వినతి పత్రం ఇచ్చిన ఆవుల ముత్తయ్య





ఓదెల/ పెద్దపల్లి జూన్ 11

(అక్షరం న్యూస్) గత ప్రభుత్వంలో అనేక నిద్రతో హరితహారం లో భాగంగా మడక ప్రభుత్వ భూములు నాటిన పండ్ల చెట్లను నిర్దాక్షణంగా పీకేసి భూమిని ఆక్రమించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మడక గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని మడక గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 492 లో గత రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కింద ఎంజి ఎన్నారై ఈజీఎస్ కింద అనేక డబ్బులు ఖర్చు పెట్టి చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ తరుణంలో దాదాపు ఐదు సంవత్సరాల క్రింద ప్రభుత్వ భూములు జామ మామిడి రకరకాల పండ్ల చెట్లు పెట్టారు ఇప్పుడు దాదాపు పూతకాత దశలోనే ఉన్నాయి. వాటిని కొంతమంది తొలగించి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారని ఈ విషయంపై తమరికి తెలియజేస్తూ ప్రభుత్వ భూములు పెట్టిన చెట్లను తొలగించిన వ్యక్తులను గుర్తించి సమగ్రమైన విచారణ చేపట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి తిరుపతికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య మాట్లాడుతూ మడక గ్రామంలో 492 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో గల పండ్ల చెట్లు దాదాపు పూతకు కాతకు వచ్చిన తరుణంలో కొంతమంది వాటిని పూర్తిగా తొలగించి భూమిని ఆక్రమించుకునే కార్యక్రమం నిర్వహించుకుంటున్నారని ఇది పై అధికారులకు తెలిసిందా తెలవలేదా దీనిపై ఒక అవగాహనకు రావాలని ఇంత జరుగుతున్న ఎందుకు దీనిపై గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకోలేకపోతున్నారని మండిపడ్డారు తప్పకుండా దీనిపై చర్యలు గనుక తీసుకోకపోతే ఎంత దూరమైనా వెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకునేదాకా విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం క్షమించరాని నేరమని దీనిపై రాజి పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు

# న్యాయమూర్తికి శుభాకాంక్షలు





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

ఇటీవల న్యాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి .రాజగోపాల్ ను శుక్రవారం ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఖమ్మం న్యాయవాద సొసైటీ డైరెక్టర్లు విరామ సమయంలో తన చాంబర్లో కలిసి పూల మొక్క బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, కాసర రాజశేఖర్ రెడ్డి,బత్తుల బసవ పున్నయ్య, రావూరి నరసింహారావు,ఆకుల శేఖర్, హేమంత్, వెంకట్ నారాయణ గౌడ్ ,జాలావతి, ఆవుల అనురాధ, మోసెస్ క్రిస్టఫర్ తో పాటు పలువురు న్యాయవాదులు సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి..

- కొత్త కలెక్టర్ కు విన్నవించిన ఖమ్మం జర్నలిస్టులు..
- సానుకులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేట్టి..
- ఎంపి రేణుకచౌదరి,జిల్లాఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డిలకు కూడా మొరపెట్టుకున్న జర్నలిస్టులు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 (అక్షరంన్యూస్)

సదీర్ఘంగా పెండింగ్ లో ఉన్నఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శు క్రవారం ఖమ్మం నగరంలోని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి విన్నవించారు. కొత్తగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఖమ్మం సెగ్మెంట్లో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ సమస్యపై కలెక్టర్ కు మెమోరాండంను సమర్పించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల ,రఘునాధపాలేం మండలం వివెకంటాయపాలేం రెవెన్యూగ్రామాల పరిధిలో పలు సర్వే నెంబర్లో23.02 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు కేటాయించిందని దీనికి అప్పటి ప్రభుత్వ క్యాబినెట్ అమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం జీవో నూ కూడా జరిచేసిందని ఈ లోగా ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో ఆ పక్రియ నిలిచిపోయిందని కలెక్టర్ కు వివరించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని పలువురు జర్నలిస్టులు తమ అవేదనను కలెక్టర్ కు వివరించారు.హైద్రాబాద్ నగరంలోని జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి సంబంధించి సుప్రింకోర్టు తీర్పు ఇస్తే దానిని కూడా ఖమ్మం జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి అనువయించి ఒక సాకుగా చూపిస్తూ పెండింగ్ లో పెట్టి నాన్చుతున్నారని,ఇది సి ఎం హామి క్రింద జారీ అయిన జివో కనుక మరోసారి మా సమస్యను పరిష్కరించి ఖమ్మం సెగ్మెంట్లో ని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి క్రషి చేస్తామని,ఫైల్ ను తెప్పించుకొని స్టడి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. రేణుక ౘౌదరి, వంశీచంద్ రెడ్డిలకు కూడా జర్నలిస్టుల వినతిపత్రాలు..ఖమ్మం అసెంబ్లీ నియోకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై శుక్రవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలు రేణుకచౌదరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి లను కూడా ఖమ్మం జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తామనే హామి ఇచ్చారని,గత ప్రభుత్వం జారీచేసిన జి వోను ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరింపజేయాలని జర్నలిస్టులు రేణుక ౘౌదరికి, వంశీచంద్ రెడ్డి లకు విన్నవించారు దీనికి తీవ్రంగా స్పందించి ఇరువురు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటికి నెరవేర్చుకుంటూ వస్తున్నామని,జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను కూడా త్వరగా పరిష్కారం అయ్యేందుకు శాయశక్తులా క్రషి చేస్తామని హామి ఇచ్చారు.పై కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,స్థంభాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్ ,టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర అధ్యక్ష కార్యదర్శులు మైసాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,వివిధ సంఘాల నాయకులు జనార్ధనాచారి,పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్,హరీశ్ కొరికుప్పుల రాంబాబు, కళ్యాణ చక్రవర్తి,జగదీశ్, ఉపేందర్. రాము. రవి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

- పార్వతి సమేత రామగింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11 /వైరా (అక్షరంన్యూస్)

శ్రీ పార్వతి సమేత రామగింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిధులుగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు.వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో స్వయంభూ శ్రీ పార్వతి సమేతంగా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైరా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య సతీమణి శ్రీమతి దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలక కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం దేవస్థానం ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్గా శ్రీమతి దొడ్డ ఉషారాణి కి అభినందనలు తెలిపి ఈ యొక్క ఆలయంవైరా మండలంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఇక్కడ ప్రతి ఏటా తిరునాళ్లు దొరుకుతాయి యొక్క అద్భుతమైన పుణ్యక్షేత్రానికి మరియు పాలకమండలి మొత్తం ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ ప్రాంతం నుంచి ఆనాడు మల్లు అనంత రాములు నాగర్ కర్నూల్ లో ఎంపీగా మల్లు అనంత రాములు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత గ్రామాల్లో ఇలాంటి పుణ్యక్షేత్రం ఉండటం చాలా శుభ పరిణామం యొక్క నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకమండలి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎక్కడా కూడా రాగద్వేషాలకు పోకుండా పరిపాలన అందించాలని మరొక్కసారి వారికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, వైరా ,కొణిజర్ల, ఏన్కూరు,జూలురుపాడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్, పెద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు, నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ, గద్దె మల్లికార్జునరావు, గోసు రాధాకృష్ణ షేక్ సైదాతదితరులు పాల్గొన్నారు.


# ప్రారంభానికి ముస్తాబయితున్న ఓదెల కోర్టు



ఓదెల/ పెద్దపల్లి జూలై 11

(అక్షరం న్యూస్) ఓదెల శ్రీరాంపూర్ మండలాల ప్రజల సౌకర్యం కోసం ఓదెల కేంద్రంలో నూతనంగా మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు 13 న ప్రారంభానికి ముస్తాబవుతుంది కోర్టు ప్రారంభానికి హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్ ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమానికి హైకోర్టు జిల్లా కోర్టు జడ్జిలతో పాటు అడ్వకేట్స్ పాల్గొంటారు ఈ కార్యక్రమాలు అన్నిటిని కోర్టు సూపర్డెంట్ ఎం కొమరయ్య దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు కోర్టు భవనం చుట్టూ ఉన్న స్థలాలను పార్కింగ్ స్థలాన్ని స్థానిక ఎస్సై దీకొండ రమేష్ మరియు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పర్యవేక్షించారు ప్రారంభానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు

# సైకిల్ పై వెళ్తూ కాలువలో పడి మృతి చెందిన రైతు



ఓదెల/ పెద్దపల్లి జూలై 11(అక్షరం న్యూస్)

సైకిల్ పై పొలం పనులకు వెళ్తూ ప్రమాదవశాస్తూ కాలంలో పడి మృతి చెందిన సంఘటన గుంపుల గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంపుల గ్రామానికి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి సుమారు సాయంత్రం ఐదు గంటలకు పొలం వద్దకు సైకిల్ పై వెళ్తూ వస్తుండగా ప్రమాదవశాస్తూ పోలాల పక్కన ఉన్న కాలువలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనను పరిశీలించారు అనంతరం మృతుడి భార్య దాసరి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దీకొండ రమేష్ తెలియజేశారు.

## గబ్బెట లో వర్షాలు కురువాలని గ్రామ దేవతలకు జలాభిషేకం, పూజలు



జనగాను జిల్లా రఘునాథపల్లి ( అక్షరం న్యూస్ ) జూలై 11 :

వర్షాలు కురువక పోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన మహిళలు శుక్రవారం డప్పు చప్పుల మధ్య నీటి బిందెలతో వెళ్లి గ్రామ దేవతలైన బొడ్రాయి, పోచమ్మ దుర్గమ్మ, ఎల్లమ్మకు తల్లులకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలతో పాటు నైవేద్యం సమర్పించి వరణుడు కరుణించి వరాలు కురియాలని మొక్కుతున్నారు. అనంతరం మహిళలంతా సుట్టుక ముదు బతుకమ్మ అడిగాడు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ జిట్టబోయిన రాజు, మాజీ ఎంపీటీసీ గూడెల్లి శిరీష సురేష్, వార్డు సభ్యులు మహమ్మద్ రంజాన్ తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేసిన .. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 11/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం ముసలిమడుగు గ్రామాలలో 40 మంది

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారితో టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వారిలో ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చి నివాసం లేని ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో ఉండకూడదని వారందరికీ నివాస గృహాలను ఇవ్వాలని ఉద్దేశంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు నిర్మిస్తామని ఏదైతే హామీ ఇచ్చారో దాన్నిఅమలు చేయడం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మన వైరా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఈనాడు వైరా మండలం ముసలమడుగు గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు ఈరోజు పట్టాల పంపిణీ చేయడం జరిగింది అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు....ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, వైరా ,కొణిజర్ల, ఏన్కూరు, జూలురుపాడు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్, పెద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు, నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ, గద్దె మల్లికార్జునరావు, గోసు రాధాకృష్ణ షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు సన్మానం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 11: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పిం చడానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలేటి యాదవ రెడ్డితో పాటు ఉపాధ్యాయులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, విద్యార్థుల సంఖ్యకు అవసరమైన టాయిలెట్స్ ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో లింగాల జగదీష్ చందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య పాల్గొన్నారు

## తహసీల్దార్ ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరంన్యూస్), జూలై 11: తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఫణి కిషోర్ ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాద్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శుక్రవారం కలిసి పూల బొకె ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్. లోనే శ్రావణ్ కుమార్. రంగోజు ఈశ్వరయ్య,రమేష్, బిక్షపతి, గొరిగె రవి నామాల బుచ్చయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన..వైరా ఎస్సై పుష్పాల రామారావు

- ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోపేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన..వైరా ఎస్సై పుష్పాల రామారావు



ఖమ్మం)స్టాఫ్ రిపోర్టర్/ వైరా జులై /11 (అక్షరంన్యూస్)

వైరా మండల పరిధిలోని పాలడుగు,గొల్లనపాడు గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిచే ఆ సంస్థ చైల్డ్ కేర్ సెంటర్లకు చెందిన సుమారు 147 మంది పేద స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ కార్యక్రమానికి ఎస్సై పి. రామారావు, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులువై ఇమ్మానియేల్ హాజరై వారు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్,నోట్ పుస్తకాలు,పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డే కేర్ సెంటర్ ఇన్చార్జి మోదుగు వినోద్ కుమార్, రోజమ్మ,సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి, సతీష్, టీచర్లు రాజేష్, మహబూబ్బి, మణి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ కేటీఆర్ ఏ "శ్రీరామరక్ష"

- తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచిన బిజెపి అధ్యక్షుడు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర బీఆర్ఎస్వీ నాయకుడు కంచర్ల రవిగౌడ్

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 11 (అక్షరం న్యూస్): భారతదేశ చిత్ర




పటంలో తెలంగాణ రాష్ట్ర పటంను విస్మరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర టిఆర్ఎస్వి నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ ఏపీ మంత్రి నారా లోకేష్ కు ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ బహుకరించిన తెలంగాణ రాష్ట్రము లేని భారతదేశ చిత్రపటంలో ఉద్దేశ్యపురంగా తెలంగాణ రాష్ట్రమును విస్మరించారని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ప్రజలను ఉద్యమకారులను కించపరచడమే నని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతున్న తెలంగాణ అస్తిత్వం సంస్కృతిపై సంప్రదాయంపై బిజెపి,టిడిపి నేటికీ కుట్రలు దాడులు చేస్తూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు గోదావరి కృష్ణ జలాలను దోచుకోవడం మరోవైపు భారతదేశ చిత్రపటం నుండి తెలంగాణ రాష్ట్రమును పేరు విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన అమరవీరులను అగౌరపరచడం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణాకు ఎప్పుడూ కేసీఆర్ కేటీఆర్ ఏ శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ రెండు కూటములుగా ఏర్పడి తెలంగాణను చిన్న చూపు చేస్తుందని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తెలంగాణ అంటే ఏంటో తడాఖా చూపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం అనిల్ గౌడ్, వడ్లూరి సాయి, సూర్య, ఎస్ కె అప్రోచ్, వెంకటేష్, ఎండి అజ్జు, తిరుమలే రాకేష్, అక్రమ్,పాల్గొన్నారు.

## రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో జరిగిన శుక్రవారం సభ కార్యక్రమం



చొప్పదండి /కరీంనగర్, జులై 11 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం లోని రాగంపేట ప్రైమరీ స్కూల్ ఆవరణలో రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు,ఐసీడీఎస్ అధికారులు వీరందరూ హాజరై తల్లులకి ఆరోగ్య మహిళా గురించి అవగాహన కల్పించారు ప్రతి మంగళవారం శుక్రవారం ఆరోగ్య పరీక్షలు చేయబడును ప్రతి మహిళ కూడా హాస్పటల్ కి వచ్చి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అంగన్వాడీ పిల్లల్లో పిల్లల్ని నమోదు చేయించాలని ప్రైవేటుకు పంపించొద్దని అంగన్వాడీ నుండి ప్రైమరీ స్కూల్ కి ప్రైమరీ స్కూల్ నుండి హై స్కూల్ కి గవర్నమెంట్ ఇంత మంచి వసతులు కల్పించినప్పుడు ప్రైవేటుకు ఎందుకు వెళ్లాలని తల్లులకు అవగాహన కల్పించారు. గవర్నమెంట్ హాస్పిటల్స్ గవర్నమెంట్ స్కూల్స్ గురించి ప్రజలు తెలుసుకోవాలని అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో తల్లులు,పిల్లలు,కార్యదర్శి,విఓ,లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందాకారములో గుమ్లాపూర్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వైపు వచ్చే రోడ్డు

- ముఖ్యంగా రోడ్డుకు రెండు వైపులా దళితుల ఇండ్లు వున్న
- ప్రధాన రోడ్డుపై ఇలా రాత్రుళ్ళు చీకటిగా ఉండటం ఏమిటీ?
- ఏమన్నా అంటే సెంట్రల్ లైటింగ్ వర్క్ జరుగుతుంది అంటారు
- మరి మిగతా ప్రధాన రోడ్డు వెంబడి కూడా సెంట్రల్ లైటింగ్ వర్క్ జరుగుతుంది
- మరి అక్కడ లైట్లు వెలుగుతున్నాయి కదా అంటున్న ఈ రోడ్డు వెంబడి నివసించే ప్రజలు



చొప్పదండి/ కరీంనగర్,జులై 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని ప్రధాన రహదారి అయిన గుమ్లాపూర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వైపు వచ్చే రోడ్డు పై రాత్రి వేళల్లో లైట్లు వెలగక అంధకారాములో వుంది.ముఖ్యంగా రోడ్డుకు రెండు వైపులా దళితుల ఇండ్లు వున్న ఈ ఏరియాలో ఇలా లైట్లు వెలగకుండా ఉండటం మరి కావాలని చేస్తున్నారా లేదా ఏదయినా సాంకేతిక సమస్య ఉందా లేదా లైట్లు చెడిపోయాయా అని ఈ దారిలో రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు,ముఖ్యం గా ఈ ఏరియా ప్రజలు అంటున్నారు.ప్రధాన రోడ్డుపై ఇలా రాత్రుళ్ళు చీకటిగా ఉండటం ఏమిటీఏమన్నా అంటే సెంట్రల్ లైటింగ్ వర్క్ జరుగుతుంది అంటారు.మరి మిగతా ప్రధాన రోడ్డు వెంబడి కూడా సెంట్రల్ లైటింగ్ వర్క్ జరుగుతుంది కదా మరి అక్కడ లైట్లు వెలుగుతున్నాయి కదా అని ఈ రోడ్డు వెంబడి నివసించే ప్రజలు అంటున్నారు. రాజ్యాంగం లో అందరూ సమానం అని చెపుతున్నపుడు మరి సెంట్రల్ లైటింగ్ పని జరుగుతున్న ప్రధాన రహదారి పై మిగతా ప్రాంతాల్లో లైట్లు వెలుగుతుండగా ప్రధాన రోడ్డుపై కేవలం దళితులు నివసించే గుమ్లాపూర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వైవు వచ్చే ప్రధాన రహదారి వెంబడి లైట్లు వెలగకపోవటము కొన్ని సందేహాలు కు టావు ఇస్తుంది.ఇకనైనా మున్సిపాలిటీలో యంత్రాంగం మేల్కొని దళితులు నివసించే ఈ ప్రదేశంలో లైట్లు వెలిగేలా చర్యలు తీసుకువాలని ప్రజలు కోరుతున్నారు.

## నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు

- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్




మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 11/(అక్షరం న్యూస్ ):-భారతదేశంలో 12 లక్షల మంది ఇంతవరకు ప్రపంచాన్ని చూడ లేదని వారందరూ కూడా దీనస్థితిలో ఒక నేత్రదాత కోసం ఎదురుచూస్తున్నారని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవేదన వెలిబుచ్చారు.ప్రతిమనిషి చనిపోయిన తర్వాత వారి దేహాన్ని కాల్చడం ద్వారా బూడిద పాలు చేయడం పాతి పెట్టడం ద్వారా మట్టిపాలు చేయడం జరుగుతుందని అలా కాకుండా ప్రతి వ్యక్తి చనిపోయిన తర్వాత వారి నేత్రాలను దానం చేయడం ద్వారా మరొక ఇద్దరికీ మరొక జీవిత కాలం పాటు దానం చేసిన వారికి అమర్చిన నేత్రాల ద్వారా ఇంకో జీవితకాలం ప్రపంచాన్ని చూసే అవకాశం దక్కుతుందని తెలిపారు. శుక్రవారం నాడు లయన్స్ క్లబ్ బేరా మానుకోట ఆధ్వర్యంలో శ్రీ సత్య లైన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేసముద్రం మండల కేంద్రం లోని ఉప్పరపల్లి రోడ్డు నందు గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (టీడబ్ల్యూ ఆర్ ఎస్)లోఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో డాక్టర్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కంటి పరిరక్షణ కోసం మనం నిత్యం అందుబాటులో ఉండే ఆకుకూరలు,క్యారెట్, ములక్కాయల ఆకులతో తయారు చేసిన పొడితో ఆరోగ్యంగా ఉండటం సాధ్యమని కంటి సంరక్షణ కోసం 20 -20 -20 ఫార్ములా అత్యంత విలువైన ఫార్ములా అని ఈ నిబంధన ప్రకారం 20 నిమిషాలు డిజిటల్(సెల్ఫోన్, టీవీ,కంప్యూటర్) పరికరాలు ఉపయోగించిన తర్వాత 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువు లేదా ప్రకృతిని 20 సెకండ్ల పాటు చూస్తే కండ్లు పూర్తిస్థాయిలో రిలాక్స్ అవుతాయనీ ఈ సరళమైన పద్ధతిలో మనం కండ్లు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు నని, ఏ,విటమిన్ అధికంగా కల క్యారెట్,బొప్పాయి,మునగాకు పొడి, కరివేపాకు, కొత్తిమీర, పాలకూర తోటకూర లాంటి అతి తక్కువ ధరలో దొరికే ఆకుకూరలను ఉపయోగించడం వల్ల కంటి జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ అశోక్ వివరించారు.ఈ సందర్భంగా సత్య లైన్స్ కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ ధారావత్ రెడ్య నాయక్ ఆధ్వర్యంలో సుమారు 800 మంది విద్యార్థులను పూర్తిస్థాయిలో కంటి పరీక్షలు జరిపి వారికి ఉచిత మందులను అందజేయడంతో పాటు జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు అఖిల్,గణేష్, సుమన్,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ లతోపాటు గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత,ఉపాధ్యాయ సిబ్బంది ఇందిరా,సరిత, రాజేశ్వరి,లలిత,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609